ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం, డిసెంబర్ 19, 2025

సంపుటి - 22 | పేజీలు -12 + 8
సంచిక 87 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

- పోలీసింగ్ అంటే భయం ఉండాల్సిందే
- క్రైమ్ రేట్ ఎక్కువగా ఉన్న జిల్లాలను సమీక్షించాలి
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో శాంతిభద్రతలపై చంద్రబాబు




రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్య మని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు.

2

## ఈ క్రెడిట్ అంతా సహచరులు...

# అధికారులదే



- ఎపిని పారిశ్రామికంగా అభివృద్ధి పట్టాలకు ఎక్కిస్తున్నాం
- ఎకనమిక్ టైమ్స్ పురస్కారంపై కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు

కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదు

ప్రతిష్ఠాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును ప్రముఖ దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ అవార్డుపై కలెక్టర్ల సదస్సులో సీఎం స్పందించారు. ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తాను తీసుకోలేదని.. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పారు.

**అమరావతి (నినాదం):** ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా తన సహచరులు, అధికారులు, కలెక్టర్లదే అని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచిందని... ఆ తర్వాత ప్రతీ ఏడాది ఏపీనే అగ్రస్థానంలో నిలిచిందని సీఎం చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా ఏపీనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని సీఎం తెలిపారు. 18 నెలల్లో 25 పాలసీలను తీసుకువచ్చి పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నామన్నారు. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేస్తున్నామని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారని.. ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదని ముఖ్యమంత్రి వెల్లడిరచారు. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారని.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం.. చేసి చూపిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చామని.. దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని వెల్లడిరచారు. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించిందన్నారు. అందుకే ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌ను అమలు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

వివరాలు 2లో..



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ' బిల్లుకు

# లోక్‌సభ ఆమోదం

- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- వెల్‌లోకి దూసుకెళ్లి వ్రపభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నామన్న శివరాజ్‌సింగ్



వివరాలు 2లో..

**న్యూఢిల్లీ, (నినాదం):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండిరగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు

## సమస్యల పరిష్కారానికే

# ప్రజాదర్బార్‌లు

### గంట్యాడ దర్బార్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లాలోని గంట్యాడ మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లో సామాన్య ప్రజల నుంచి

వివరాలు 2లో..

## చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

- బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు
- పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్
- అభినందించిన డిప్యూటీ సిఎం పవన్ తదితరులు



వివరాలు 2లో..

**అమరావతి (నినాదం):** ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడిరచారు. 'చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్టాన్రికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్టాభ్రివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ,

## నకిలీ మద్యం కేసు


### జోగి బ్రదర్స్‌కు దక్కని ఊరట



వివరాలు 2లో..

## ప్రధాని మోడీకి మరో గౌరవం

### ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం



2

## రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేలా దిశానిర్దేశం

- రెండ్రోజులు కలెక్టర్ల సదస్సులో సిఎం సూచనలు
- సమావేశ వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి




**అమరావతి (నినాదం):** రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారని సమాచారశాఖ మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడింతచారు. 2లో...

## సభలో విపక్షం తీరు దారుణం

- ప్రతులను చించివేయడం సభను అవమానించడమే

### కేంద్రమంత్రులు బఘేల్, చిరాగ్ పాశ్వాన్



2

## జగన్ ఓ విజిటింగ్ పొలిటీషియన్

- పిపిపి మోడల్‌పై అవగాహనారాహిత్యం
- కోటి సంతకాల సేకరణ పేరుతో కొత్త డ్రామాలు
- ఆసుపత్రులను నిర్మించిన వారిని జైలుకు పంపుతామనడం అజ్ఞానం
- మీడియా సమావేశంలో జగన్ తీరుపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం



వివరాలు 2లో..

**అమరావతి (నినాదం):** రాష్ట్రంలో ఒక విజిటింగ్ పోలిటీషియన్ అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ విమర్శించారు. కావాలని బలప్రదర్శనలు చేయడం ఆయనకు రివాజుగా మారిందన్నారు. గవర్నర్‌ని కలిసి కోటి సంతకాల సేకరణ అంటూ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై మంత్రి సత్యకుమార్ మండిపడ్డారు. ఈ మేరకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఖరిపై మంత్రి సత్య కుమార్ నిప్పులు చెరిగారు. ఈ రోజు అన్ని పరిధిలు దాటి చింత చచ్చినా పులుపు చావలేదన్న విధంగా ఆయన వ్యవహరించారని విమర్శించారు. మెడికల్ కాలేజీలో ఎవరైనా కన్‌స్ట్రక్షన్‌కు తీసుకుంటే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత జైలుకు పంపుతాననడం అత్యంత హేయమైన వ్యాఖ్యలుగా ఆయన అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలు ఆయన సంకుచిత మనస్తత్వానికి

## పంచాయితీ ఫలితాలు

# మా పాలనకు గీటురాయి

- రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
- బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3 శాతం కూడా సీట్లు దక్కలేదు

ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి


మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన ▸▸వివరాలు 2లో



## పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

- పసుపు బియ్యంపై ప్రమాణాలు
- ఒకటి రెండు ఓట్లతో ఓటమి..గెలుపు
- టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు




**హైదరాబాద్, (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి. ఒకే కుటుంబంలో కొందరు ప నకిలీ మద్యం కేసు జోగి బ్రదర్స్‌కు దక్కని ఊరట

▸▸తరువాయి 2లో

# సిఎం రేవంత్ రెడ్డి నిర్వాకం

### రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం - మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు

**మెదక్:** రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్లు అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్ లు, మ్యాప్ లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండిరతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు. ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ▸▸వివరాలు 2లో



### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో

# వీబీ జీ రామ్ జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్`గ్రామీణ్' (వీబీజీరామ్‌జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడిరది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండిరచారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఎ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ`నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. అనంతరం సభను వాయిదా వేశారు.

# పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. □ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమితి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌం టింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. భైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి డెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన డెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్ఎస్ బలపరిచిన డెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండ లం భూక్యాతండా సర్పంచ్ స్థానానికి తొలు త ఎనిమిది మంది నామినేషన్ వేశారు. కాంగ్రెస్ బలపరిచిన మదన్‌కు మద్దతు ఇవ్వాలని తండావాసుల నిర్ణయంతో ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. చివరి రోజు బీఆర్ఎస్ బలపరిచిన రమావత్ శ్రీకాంత్ సైతం విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా, మూడు నిమిషాలు ఆలస్యం కావడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. మూడో విడతతో మూడు ఓట్ల అధిక్యంతో శ్రీకాంత్ గెలిచాడు. అదృష్టం వరించిన అభ్యర్థులు నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బెల్గాం తండా సర్పంచ్‌గా జాదవ్ గోకుల్‌దాస్ టాస్ ద్వారా ఎన్నికయ్యాడు. బెల్గాం తండా జీపీలో అనిల్, జాదవ్ గోకుల్‌కు 192 చొప్పున సమాన ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా అదృష్టం గోకుల్‌ను వరించింది. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని కంఠం గ్రామంలో టాస్ ద్వారా సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అజ్గిరి సాయినాథ్ గెలుపొందారు. ఇబ్రహీంపేట్ జీపీ, బోర్లం క్యాంపు తండాలో ఇద్దరు వార్డు సభ్యులను టాస్ ద్వారా నిర్ణయించారు.

## సభలో విపక్షం తీరు దారుణం

**న్యూఢిల్లీ, (నినాదం):** కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించి వేశారని.. ఇది ఖండిరచాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

### చంద్రబాబుకు మరో
# అరుదైన గౌరవం

సంస్కరణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నదని లోకేశ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్‌లు

వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అధికార యంత్రాంగం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహించటం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి 124 అర్జీలు వచ్చాయన్నారు. రెవిన్యూ, విద్యుత్, పెన్షన్లు, ఉపాధి అవకాశాల గురించిన అర్జీలు ప్రజలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటికి పరిష్కారం చూపాలన్నారు.ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం కేసు

**అమరావతి (నినాదం):** నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్ (ఎ7), ప్రదీప్ దాస్ ( ఎ8), కళ్యాణ్ ( ఎ12), రవి (ఎ4), శ్రీనివాస్ తిరుమలశెట్టి (ఎ13), శ్రీనివాస్ రెడ్డి (ఎ11), సతీష్ (ఎ17) లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావు (ఎ1)తోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు (ఎ2)తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి ఈ రోజుతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్‌ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. అయితే తమను నెల్లూరు కోర్టు నుంచి విజయవాడ కోర్టుకు మార్చాలంటూ వీరు కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మధ్యాహ్నం విచారిస్తామని ఎక్సైజ్ కోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది.

## ప్రధాని మోడీకి మరో గౌరవం

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ ` ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్`కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

### రాష్ట్రాన్ని ప్రగతిపథంలో
## నడిపించేలా దిశానిర్దేశం

ప్రజల్లోకి ప్రభుత్వ నిర్ణయాలను తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసకున్నట్టు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సమావేశం జరిగిందని మంత్రి వెల్లడిరచారు. కలెక్టర్ల మధ్య అభివృద్ధి, సంక్షేమంలో పోటీ తత్వాన్ని పెంపొందించేలా సమావేశాల్లో చర్చలు జరిగాయన్నారు. ప్రజలకు వేగంగా సుపరిపాలన అందించేలా, పలు సమస్యల పరిష్కారించేలా సమావేశం జరిగిందన్నారు. 18 నెలలల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి, సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరిపినట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో అమలుచేసే ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలుచేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. పీజీఆర్ఎస్‌లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్న మంత్రి... ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సీఎం గట్టిగా ఆదేశించారని తెలిపారు. రీసర్వే, 22ఏ, పాస్ బుక్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో తమకు దక్కని భూములను 22ఏలో చేర్చి ప్రజలను ఇబ్బందులు పెట్టారని, లింక్ డాక్యుమెంట్లు అంటూ ఇబ్బంది పెట్టకుండా అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లతో సమస్య పరిష్కరించాలని ఆదేశించినట్లు వివరించారు. వివాదాలు, గొడవలు సృష్టించే వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నేరాల 5.5 శాతం తగ్గాయని సీఎం తెలిపారని, 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని డీజీపీ నివేదించినట్లు వెల్లడిరచారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని, క్రైం రేట్ ను తగ్గించాలని ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి తెలిపారు. సోషల్ మీడియాలో కించపరిచేవారు, అరాచకాలు చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

## సిఎం రేవంత్ రెడ్డి నిర్వాకం

రైతులకు అడుగడుగునా కష్టాలే.. ఈ రోజు వరకు కూడా 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 'యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ల ఃఖా పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి..' అని వ్యాఖ్యానించారు.

# జగన్ ఓ విజిటింగ్ పొలిటీషియన్

నిదర్శనమన్నారు. మీకు ధైర్యం ఉంటే ఈ శాఖను నిర్వహిస్తున్న తనను జైలుకు పంపాలని మాజీ సీఎం జగన్‌కు మంత్రి సత్యకుమార్ సవాల్ విసిరారు. ఈ విషయంలో ధైర్యం ఉంటే సీబీఐ విచారణ కోరండని సూచించారు. మీకు ధైర్యం ఉంటే తనను న్యాయస్థానాలు ద్వారా జైలుకు పంపాలని మాజీ సీఎం జగన్‌కు స్పష్టం చేశారు. వైద్య కళాశాలల నిర్మాణం కోసం ముందుకు వస్తున్న సంస్థలను బెదిరించడం సరికాదని వైఎస్ జగన్‌కు ఆయన హితవు పలికారు. 30 కేసులకుపైగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి .. ఒక జైలు జీవి ఇలాంటి అసత్య ప్రచారం చేయడం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. ఈ తరహా అహంకారపూరిత వ్యాఖ్యల వల్లే మిమ్మల్ని ఎన్నికల్లో ప్రజలు ఓడిరచారని గుర్తు చేశారు. ప్రభుత్వంలో ఏమైనా లోపభూయిష్ట విధానం ఉంటే దాని గురించి మాట్లాడాలంటూ జగన్‌కు సూచించారు.పిపిపి మోడల్‌లో ఇవ్వడం తప్పయితే.. మరి 108ను ఎలాంటి రూల్స్ పాటించకుండా అరబిందోకు పిపిపి మోడ్‌లో ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించారు. వాటిని విస్మరించి వీటిని తప్పని చెప్పడం ఏమిటని వైఎస్ జగన్‌ను నిలదీశారు. గతంలో మీరు నడిపిన ఆరోగ్యశ్రీ, క్యాథలాబ్‌లను కూడా పిపిపి అంటారా? అని సందేహం వ్యక్తం చేశారు. ఈ 18 నెల్లల్లో పేదల వైద్యం కోసం ఎన్టీఆర్ వైద్య సేవల పేరుతో రూ. 6 వేల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. వైఎస్ జగన్ ఈ రకంగా మాట్లాడడం వాస్తవానికి దూరంగా ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేసిన నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని పార్టీ అధిష్టానం రాజీనామా చేయించిందే కానీ.. మెడికల్ కాలేజీల అంశంలో కాదని ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ వివరించారు. స్కాలర్‌షిప్‌ల విషయంలోనూ పెద్ద స్కాం చేశారని.. తమ తప్పును కప్పిపుచ్చడానికి ఈ తప్పులు వెతుకుతున్నారన్నారు. 420 పడకల ఆసుపత్రుల నిర్మాణానికి ఎక్కువ నిధులు కేటాయించారని.. వారు ప్రస్తుతం అవినీతి అని ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రులు మెడికల్ కాలేజిలకు రూ.125 కోట్లు ఖర్చు అవుతుందంటున్నారన్నారు. ఈ రోజు సైతం జగన్ చెప్పిందే చెబుతున్నారని తెలిపారు. స్థాయి సంఘం కూడా ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో పిపిపికి వెళ్లడం తప్పు లేదని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. పిపిపి అనేది ఎన్డీఏ ప్రభుత్వ విధానం..100 మంది జగన్మోహన్ రెడ్డిలు కట్టగట్టుకుని వచ్చినా ఎవర్నీ ఏం చేయలేరని స్పష్టం చేశారు. రూ. కోటి 40 లక్షల కుటుంబాలకు రూ. 25 లక్షల వరకూ వైద్యం అందాలని ఎన్డీఏ ప్రయత్నం చేస్తుందని వివరించారు. అందుకు కొన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. జగన్ ఈ పరిస్థితి నుంచి బయటకు రాకుంటే.. వచ్చే ఎన్నికల్లో ఆయన పార్టీకి ఇప్పుడు వచ్చినన్ని సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. జగన్ ఏదీ చేయడు తాటాకు చప్పుళ్లు చేస్తాడని వ్యంగ్యంగా అన్నారు. కాలేజిలు నిర్మాణం ఉండకూడదు.. విద్యార్థులకు సీట్లు రాకూడదు... పేదలకు వైద్య అందకూడదనేది వైఎస్ జగన్ నినాదంలా ఉందంటూ ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితి చూస్తే.. ఆత్మనూన్యతా భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారన్నారు. ఇది ఒక రకమైన మానసిక స్థితి అని చెప్పారు. తొందరగా ట్రీట్‌మెంట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. పిపిపి మోడ్‌లో ప్రభుత్వాసుపత్రులు రావడం వల్ల పేద విద్యార్థులకు సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పిపిపి మోడ్‌ను ప్రైవేటైజేషన్ అంటూ ఆయన సేకరిస్తున్నవి కోటి సంతకాలు కావని.. అవి కోడి గీతలంటూ ఎద్దేవా చేశారు. జగన్మోహన రెడ్డి పాలనలో ఐదు సంవత్సరాల్లో ఆయుష్ ప్రతిపాదనలు సైతం కేంద్రానికి పంప లేదని గుర్తు చేశారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాకు రూ. 300 కోట్లు ఖర్చు కాలేదన్నారు. అది కేంద్ర ప్రభుత్వం కార్యక్రమం అని.. అందుకు నిధులు కేంద్రం నుండి వచ్చాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

**పోలీసింగ్ అంటే భయం ఉండాల్సిందే - క్రైమ్ రేట్ ఎక్కువగా ఉన్న జిల్లాలను సమీక్షించాలి**

**- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో శాంతిభద్రతలపై చంద్రబాబు**

**అమరావతి (నినాదం):** రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్య మని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు. పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. గురు వారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండోరోజు శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్‌రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు అధికమయ్యాయో విశ్లేషించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడిరచిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అలాగే మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని.. మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్‌ట్రెండ్ పెరుగుతోందని వివరించారు.అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని ఆయన సోదాహరణగా వివరించారు. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పారు. డీహెచ్‌ఎంఎస్.. ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న ఈ సమావేశంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు వివరించారు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామన్నారు. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని సీపీ రాజశేఖర్ బాబు వెల్లడిరచారు.

## ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

హైదరాబాద్: అవినీతికి పాల్పడ్డ ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. నిర్మల్, ఖమ్మం జిల్లాలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా భైంసా మండలంలో తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి భీమన్న గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి రూ. 9వేలు ఫోన్ పే చేయించుకున్నందుకు ఆధారాలతో సహ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. భైంసా ఎన్‌బీ నగర్‌లో నివాసముండే ఒకరు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్, ఎఫ్‌టీఏ బిల్లు కోసం సీనియర్ అసిసెంట్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం దాడులు చేసి భీమన్నను పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న ఉషా శుభ కామేశ్వరి రూ. 10 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు.

ల్యాండ్ మ్యుటేషన్ కోసం అవసరమైన ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్‌కు ఆర్‌ఐను సంప్రదించారు. దీంతో లంచం డిమాండ్ చేసిన ఆమెకు రూ.10 వేలు బాధితులు అందిస్తుండగా మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆర్‌ఐపై కేసు నమోదు చేసుకుని ఏసీబీ కేసులను విచారిస్తున్న వరంగల్ జడ్జి ఎదుట ప్రవేశపెట్టారు.



## ఆరోగ్యవంతమైన సమాజమే సొసైటీ లక్ష్యం

**పాలేరు డిసెంబర్ 17 (నినాదం):** ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమే సోసైటీ లక్ష్యమని భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు.మండలం లోని బోదులబండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీలకు పౌష్టికాహారం కిట్లు ను సోసైటీ ఆధ్వర్యంలో అందించారు.స్థానిక వైద్యులు గర్భిణీలు ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా సోసైటీ ప్రతినిధులు మాట్లాడారు. మారుముల గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సోసైటీ కృషి చేస్తుందని అన్నారు. సోసైటీ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి సంపూర్ణ ఆరోగ్యం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అర్జున్ గౌతమ్,ఎస్.గీత,మాజీ జడ్పీటీసీ మీసా ముతయ్య, సోసైటీ బాధ్యులు గెల వెంకటరమణ గుప్తా,షేక్ ఖాసింసాహెబ్,కట్టెకోల చిన్ని కృష్ణ.యలమద్ది లెనిన్, కె.వీ.చారీ, ఓరుగంటి నారాయణ, కొత్తా రమేష్,లక్ష్మణావు, గెల్లా జగన్మోహన్రావు, ఏఎన్యాంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు ఏకగ్రీవానికి కృషి చేసిన నేత ఇకలేరు

**రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతి**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి**



**పాలేరు డిసెంబర్ 17 (నినాదం):** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి కీలకంగా కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి (55) ఇక లేరు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ఆయన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. నాయకన్‌గూడెం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలపాలైన రామిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ విషాద వార్తతో పాలేరు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. రామిరెడ్డి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే,తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.నేను ఒక మంచి నాయకుడిని మాత్రమే కాదు.నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను.కాంగ్రెస్ పార్టీకి,వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు.కూసుమంచి మండలంలో రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి ఆయన కృషి చేశారని,అలాగే పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల విజయానికి తన వంతు పాత్ర పోషించారని తెలిపారు.రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.



## సున్నం రమేష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి

**దమ్మపేట, డిసెంబర్ 18(నినాదం):** మండల పరిధిలోని పార్కలగండి గ్రామానికి చెందిన సున్నం రమేష్ అనారోగ్యంతో అశ్వరావుపేట ప్రభుత్వ హాస్పిటల్ నందు వైద్యం పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గురువారం ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన సూచించారు.



## నూతన సర్పంచులను సన్మానించిన మానాల మోహన్ రెడ్డి

**ఆర్మూర్, డిసెంబర్ 18 (నినాదం):** బాల్కొండ నియోజకవర్గ కమ్మర్పల్లి మండలంలో బుధవారం రోజున మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కోనాపూర్ గ్రామం, కోనాపూర్ తాండ నుంచి విజయం సాధించిన అరుణ్ రెడ్డి, సంతోష్ నాయక్ లు నిజామాబాదులో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిని గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, జిల్లా కేంద్రంలో గల మానాల మోహన్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి నూతన కోనాపూర్ సర్పంచ్ అరుణ్ రెడ్డి, కోనాపూర్ తాండ సర్పంచ్ సంతోష్ నాయకులకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలుపడం జరిగింది. వీరితో పాటు చిన్నారెడ్డి,కోనాపూర్ ఉప సర్పంచ్ ఉదయ్,మహేష్, అనిల్ లను సైతం సన్మానించారు. గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్లకు, ఉప సర్పంచ్లకు మానాల మోహన్ రెడ్డి సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డు సభ్యులకు తాను ఎల్లవేళలా అండగా ఉండి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు విజయవంతం

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**

**కలెక్టర్, ఎస్పీ, ఎన్నికల పరిశీలకులను సన్మానించిన అధికారులు**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 18 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లాలో అన్ని శాఖలసమన్వయంతోనే మూడు విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించగలిగామని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఎన్నికల పర్యవేక్షణకు కేటాయించిన ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కృతజ్ఞతలు తెలియజేస్తూ అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవలే నిర్వహించిన 20 మండలాల్లోని 453 పంచాయతీ ఎన్నికలు అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన అధికారుల కృషి అభినందనీయమని అన్నారు. వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎన్నికల అధికారుల పాత్ర పై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఎన్నికల సమయంలో భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ, ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు చక్కగా అమలు చేసినందుకు పోలీస్, రెవిన్యూ, పంచాయతీరాజ్ శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో నిర్వహించే ఎన్నికల్లో కూడా ఇదే విధంగా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇచ్చిన మార్గదర్శక సూచనలు ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. భద్రతాపరంగా ఎక్కడా సమస్యలు తలెత్తకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించామని, ఎన్నికల విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారుల కృషి ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అన్నారు. ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ....నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు, ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమర్థవంతమైన శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, డీపీఓ శ్రీరాములు, డీఎల్‌పీఓలు, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి




**ఆర్మూర్, డిసెంబర్ 18 (నినాదం):** భీంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేసుకునేందుకు పార్టీలకు అతీతంగా కలిసి రావాలని సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి కోరారు. గురువారం సర్వ సమాజ్ కమిటీ కార్యాలయంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్వ సమాజ్ కమిటీ సభ్యులు ,కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీ నాయకులతో పాటు వ్యాపారులు, మీడియా మిత్రులు, అడ్వకేట్ లు, రైస్ మిల్ వ్యాపారులు బ్రాహ్మణులు, మైనారిటీ వారు ఇతర వర్గాల వారు పాల్గొన్నారు. పట్టణంలో ఇప్పటికే కోర్టు ఏర్పాటు కు ఉత్తర్వులు వెలువడ్డాయి. దాంతో పాటు పోస్టల్ భవనం మంజూరు అయ్యింది. కాని అట్టి పనులు చేయించుకోవడంలో తీవ్ర జాప్యత వస్తోంది. దాన్ని దృష్టిలో ఉంచుకుని పార్టీల వారు ఒకరిపై ఒకరు విమర్శలకు పోకుండా పార్టీలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా అభివృద్ధి పనులు సాధించుకునేందుకు ముందుకు రావాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అఖిల పక్షం తీసుకున్న నిర్ణయం మేరకు అభివృద్ధి విషయంలో అందరు ముందుకు వెళ్లాలని చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా కోర్ట్ ఏర్పాటు కొరకు శుక్రవారం అనగా 19 న హైదరాబాద్ లో హైకోర్టు జడ్జి ప్రవీణ్ రావు, ఇతర ప్రధాన వ్యక్తుల ను కమిటీ సభ్యులు కలవాలని నిర్ణయం తీసుకున్నారు.

## టేకులపల్లిలో కాంగ్రెస్‌దే పైచేయి

**ఇల్లందు, డిసెంబర్ 18 నినాదం:** మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక పంచాయతీలు గెలిచింది. కాంగ్రెస్ 22 పంచాయతీలు, బీఆర్ ఎస్ నుంచి 9 పంచాయతీలు, స్వతంత్రులు 5 పంచాయతీలు గెలిచారు. మండలంలో బుధవారం జరిగిన ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం నిర్వహించి ఫలితాల కోసం ఎదురు చూసి రాత్రి వరకు ఫలితాలు వస్తూనే ఉన్నాయి. కాంగ్రెస్ గెలిచిన పంచాయతీలు ఇలా ఉన్నాయి. రోళ్లపాడులో కోడెం రాఘవమ్మ, కొత్తతండా (జి) మాలోత్ తారాచంద్, కుంటల్లా మోకాళ్ళ రమాదేవి, మెళ్లమడుగు ఇర్పా విజయ, కోయగూడెం కోరం సుభాష్ చంద్ర బోస్, కిష్టారం రామకృష్ణ, మొక్కంపాడు బానోత్ సురేష్, మద్రాస్ తండా బానోత్ గాంగ్లి, బోడు పొడెం స్వరూప, చింతలంక కంగల లక్ష్మి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ బానోత్ పూలబంతి, తొమ్మిదో మైల్ తండా బానోత్ పూర్ణ, బేతంపూడి ఊకె సునీత, లచ్చగూడెం ఎదళ్లపల్లి వెంకటేశ్వర్లు, చింతోనిచెలక మెట్ల తులిశమ్మ, ప్రేగాళ్లపాడు కోరం హనుమంతు, ఎర్రాయిగూడెం ఊకె రమేష్, పెట్రాంచెలక ఈసం రాజేశ్వరి, తడికలపూడి బానోత్ శంకర్ నాయక్, గంగారం ఇర్ప రుక్మిణి, కొప్పురాయి చింత కళ్యాణ్, కొత్తతండా (పీ) అజ్మీర అరుణ గెలుపొందారు. బీఆర్ ఎస్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.. టేకులపల్లి బోడ బాలు, సుక్కాలబోడు బానోత్ రామ, బర్లగూడెం కుంజ సుగుణ, రామచంద్రునిపేట వాసం సువర్ణ, రాంపురం బర్మావత్ శివ, బద్దుతండా బానోత్ నరేష్, గోల్యాతండా లకావత్ నాక, గొల్లపల్లి కోరం సుజాత సులానగర్ గుగులోత్ లక్ష్మానాయక్ గెలుపొందారు. ఇండిపెండెంట్లుగా గెలిచిన వారు.. దాసుతండా భూక్యా చందర్ సింగ్, తావుర్యతండా తేజావత్ అను, బిల్లుడుతండా భూక్యా లక్ష్మి, చంద్రుతండా బానోత్ సంతోష, శంభునిగూడెం భట్టు శివలు గెలుపొందారు.

## ఖమ్మంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ





**సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 27, 28లలో డే అండ్ నైట్ మ్యాచులు**

**టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం):** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో డిసెంబర్ 27, 28 తేదీ లలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడి యంలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాల ని సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియే షన్, టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బాల్ బా డ్మింటన్ లెజెండర్ ప్లేయర్ అండ్ కోచ్ పులి రామస్వామి మెమోరి యల్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్ర దేశ్ రెండు రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు బిబిఎఫ్ఐ అండ్ రెగ్యులేషన్స్ ప్ర కారం డిసెంబర్ 27, 28 (శని, ఆదివారం)లలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్ లను నిర్వహిస్తున్నట్లు ఆ యన పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సదుపాయా లను ఏర్పాటు చేసినట్లుతెలిపారు. క్రీడాకారులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి అన్నారు. మ్యాచ్ లు లీగ్ అండ్ సూపర్ లీగ్ తరహాలో నిర్వహిం చడం జరుగుతుందన్నారు.టీమ్ల నమోదుకు డిసెంబర్ 20 చివరి తేదీ అన్నారు. ప్రతి మ్యాచ్ కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 30 వేలు, 2వ బహుమతి రూ.25వేలు, 3వ బాహుమతి రూ.20వేలు, 4వ బహుమతి రూ. 15వేలు, 5వ బహుమతి రూ. 10వేలతో పాటు మెమొంటోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్ బ్యాడ్మింటన్ అభిమానులు, క్రీడాకారులు టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కో-కన్వీనర్ టి రామచంద్రరాజు, కో-ఆర్డినేటర్ విజయ్ కలాం, ఇంచార్జ్ డాక్టర్ పులి మధు, ట్రెజరర్ మణి భూషణ చారి, అడ్వైజర్లు శంకర మూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తి రుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ మెంబర్స్ బద్రి శ్రీకాంత్, తాజుద్దీన్ తదితరు లు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి జైలుశిక్ష

**12 మందికి భారీ జరిమానా**




**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం):** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 17 మందినీ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం గురువారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట ట్రాఫిక్ ఎస్.ఐ వంశీ కృష్ణ హాజరుపరచగా 11 మందికి ఒక్కొక్కరికి 10,000/- చొప్పున 1,10,000/- ,ఒకరికి 15,000/- మొత్తంగా 1,25,000/- రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. మొహమ్మద్ సోఫియన్, బాధోడ్ నాగేష్, షేక్ ఇంతియాజ్, ఒడ్డే రాజు విజయ్ కుమార్ లకు వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్.ఐ తెలిపారు.

## వడ్డాట్ గ్రామ సర్పంచ్‌గా ఎర్రం శ్రీనివాస్



**ఆర్మూర్, డిసెంబర్ 18 (నినాదం):** మోర్తాడ్ మండలంలోని వడ్డాట్ గ్రామ నూతన సర్పంచిగా ఎర్రం శ్రీనివాస్ భారీ మెజారిటీతో బుధవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఎర్రం శీను గతంలో మాజీ ఎంపీటీసీగా గ్రామ ప్రజలకు సేవలు అందించారు. ఈసారి మళ్లీ అవకాశం రావడంతో సర్పంచిగా రంగంలోకి దిగి, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుపొందారు. గ్రామ ప్రజలు సైతం పిలిస్తే పలికే వ్యక్తి ఎర్రం శీను అని ప్రజలు పట్టడం కట్టినట్లు తెలియజేశారు. గురువారం రోజున వడ్డాట్ గ్రామ సర్పంచిగా విజయం సాధించిన ఎర్రం శ్రీనివాస్ మోర్తాల్లో గల తన దుకాణం సముదాయానికి విచ్చేశారు. విజయం సాధించి సర్పంచ్ గా దుకాణం సముదాయం లోకి రావడంతో, మోర్తాడ్ ఆటో యూనియన్ డ్రైవర్లు, సాయి భక్తులు వడ్డాడు గ్రామ సర్పంచ్ విజయం సాధించిన ఎర్రం శ్రీనివాసులు కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టం..... రామబాణం





**ఆర్మూర్, డిసెంబర్ 18 (నినాదం):** ఆర్మూర్ పట్టణంలోని విద్యా హైస్కూల్లో న్యాయవాది గటడి ఆనంద్ విద్యార్థి విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు గ్రామపంచాయతీ నుంచి మొదలుకొని పార్లమెంట్ వరకు పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తమకు కావాల్సిన సమాచారాన్ని ఎలా రాబట్టుకోవాలో వివరించారు సమాచార హక్కు చట్టం ద్వారా సాధించిన విజయాలను క్రుప్తంగా వివరించారు అవినీతిని అంతం చేసేందుకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుంది అన్నారు ఈ చట్టం రామబాణం లాంటిదని తెలిపారు దరఖాసుదారునికి కోరిన సమాచారం ఏ ప్రభుత్వ అధికారైన తప్పుడు, అసంపూర్తి సమాచారం ఇచ్చిన, సమాచారం తప్పుదోవ పడిన అధికారికి రాష్ట్ర కమిషన్ 250 నుంచి 25 వేల వరకు జరిమానా విధిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ పోవార్ ప్రవీణ్, ఉపాధ్యాయులు పట్వారి తులసి, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చల నడుకుడ సర్పంచ్‌ను అభినందించిన కోటపాటి



**ఆర్మూర్, డిసెంబర్ 18 (నినాదం):** ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు ఈరోజు పచ్చల నడుకుడ గ్రామాన్ని సందర్శించి నిన్నటి రోజున నూతన సర్పంచిగా ఎన్నుకోబడిన కొల్లే నరయ్య ను అభినందించి శాలువాతో సత్కరించారు. కొల్లే నర్సయ్య గతంలో సర్పంచ్ గా ఎన్నుకోబడినప్ప టికీ గత 10 సంవత్సరాలుగా ఇజ్రాయిల్ లో ఉ పాధి కోసం వెళ్లి తన కుటుంబాన్ని ఆర్థికంగా స్థిరపరిచి గ్రామస్తుల కోరిక మేరకు ఎన్నికలకు కేవలం రెండు రోజుల ముందు ఇండియాకు వచ్చి మంచి మెజారిటీతో గెలవడం గొప్ప విష యంగా కోటపాటి అభిప్రాయపడ్డారు. ఇజ్రా యిల్ దేశంలో నెలకు 3, 4 లక్షల సంపాదన ఒదులుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పనతో రావడం ఎన్నికలలో పోటీ చేసి స్వతంత్ర అభివృద్ధి గా ప్రజల మన్నన పొందడం జరిగింది. నర్సయ్య నాయకత్వం లో పచ్చల నడుకుడ గ్రామం రాజకీయానికి అతీతంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం తెలిపారు కోటపాటితో పాటు ఎన్ ఆర్ ఐ లు నరేష్ వర్మ, ధీ కొండ శ్రీనివాస్( ఇజ్రాయిల్) . ప్రశాంత్ గౌడ్ లు పాల్గొన్నారు.

# మూడోసారి ముడిపడిన ఉప సర్పంచ్ ఎన్నిక!



**పాలేరు డిసెంబర్ 17 ( నినాదం):** చెరువుమాధారం లో పోలీసు పహారా మధ్య ఎన్నిక ఉప సర్పంచ్ గా నందిగామ వెంకటరత్నం ఏకగ్రీవం నేలకొండపల్లిచెరువుమాదారం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఉ త్కంఠభరితంగా సాగిన వ్యవహారంలో మూడో సారి ముడిపడింది.నేలకొండపల్లి,మండలం లోని చెరువుమాధారం పంచాయతీ సర్పంచ్ గా బీఆర్ఎస్ కు చెందిన అమరగాని యల్లయ్య ఎన్నికయ్యారు.ఉప సర్పంచ్ ఎన్నిక కు పోటీ తీవ్రం కావటంతో అకస్మిక ఎన్నిక ను గురువారం నిర్వహించారు. పంచాయతీ లో మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ కు 6 వార్డులు,బీఆర్ఎస్ కూటమి కి 6 వార్డులు వచ్చాయి.సర్పంచ్ ఓటు,తో బీఆర్ఎస్,కూటమి కి ఉప సర్పంచ్ పదవికి దక్కనున్నది. కానీ పొత్తులో భాగంగా సీపీఎం కు చెందిన వారికి ఇవ్వాలని ఆపార్టీ పట్టుబట్టటంతో ఎన్నిక రెండు పర్యాయాలు వాయిదా పడింది.గురువారం ప్రత్యేక ఆకస్మిక సమావేశంను నిర్వహించారు.రిటర్నింగ్ అధికారి గా మండల విద్యాశాఖాధికారి గా బీ.చలపతిరావు ను నియమించారు. ప్రత్యేకాధికారిగా తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ను ఏర్పాటు చేశారు.పోలీస్ పహారా సమక్షంలో ఎన్నిక ను పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు బీఆర్ఎస్-సీపీఎం మధ్య చర్చలు జరిగాయి. బీఆర్ఎస్ కు చెందిన 8.వ వార్డు కు చెందిన సభ్యుడు నందిగామ వెంకటరత్నం తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ సభ్యులకు ఓ సభ్యుడు జత కడితే ఉప సర్పంచ్ పదవి కొట్టుకపోయే అవకాశం ఉ ండటంతో చివరకు ఎట్టకేలకు బీఆర్ఎస్ నాయకులు నందిగామ వెంకటరత్నంకు ఇవ్వాలని నిర్ణయించారు.దీంతో బీఆర్ఎస్ సభ్యులు అంతా ఒకేసారసి పంచాయతీ కార్యాలయం కు చేరుకున్నారు.కాంగ్రెస్ కు చెందిన సభ్యులు ఆ తరువాత రావటంతో ఎన్నిక ఏం జరుగుతుందో నని ఇరు పార్టీల మధ్య తీవ్ర ఉత్కంఠత నడిచింది. మొత్తం మీద 8 వ వార్డు కు చెందిన నందిగామ వెంకటరత్నం ను సర్పంచ్ అమరగాని యల్లయ్య ప్రతిపాధించారు.9 వ వార్డు సభ్యుడు కొచ్చెర్ల పుల్లయ్యయ బలపరిచారు. సింగిల్ నామినేషన్ కావటంతో ఉప సర్పంచ్ గా వెంకటరత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.ఈ ఎన్నిక వద్ద గ్రామంలో రెండు పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశంతో ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది.

## సుంకేట్ గ్రామ ఉపసర్పంచిగా ఆకుల రాజేష్



**ఆర్మూర్, డిసెంబర్ 18 (నినాదం):** మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామ సర్పంచ్ గా మాక్లూర్ వనజ నర్సా గౌడ్ అలియాస్ అబ్బాస్ గౌడ్ గెలుపొందారు. సుంకేట్ గ్రామ ఉ పసర్పంచిగా ఆకుల రాజేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం రోజున జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగి భారీ మెజార్టీతో విజయం సాధించారు. సర్పంచ్,ఉప సర్పంచ్, వాడు సభ్యులను గెలిపించినందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

**బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు**
**పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్**
**అభినందించిన డిప్యూటి సిఎం పవన్ తదితరులు**



**అమరావతి, డిసెంబర్ 18 (నినాదం) :** ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. 'చంద్ర బాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్ర బాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యా ప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కరణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నదని లోకేశ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఈ క్రెడిట్ అంతా సహచరులు.. అధికారులదే

**ఏపీని పారిశ్రామికంగా అభివృద్ధి పట్టాలకు ఎక్కిస్తున్నాం**
**ఎకనమిక్ టైమ్స్ సురస్కారంపై కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు**




**అమరావతి, డిసెంబర్ 18 (నినాదం) :** ప్రతిష్ఠాత్మకమైన 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును ప్రముఖ దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ అవార్డుపై కలెక్టర్ల సదస్సులో సీఎం స్పందించారు. ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తాను తీసుకోలేదని.. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పారు. ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా తన సహచరులు, అధికారులు, కలెక్టర్లదే అని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచిందని... ఆ తర్వాత ప్రతీ ఏడాది ఏపీనే అగ్రస్థానంలో నిలిచిందని సీఎం చెప్పు కొచ్చారు. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా ఏపీనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబ డులను ఆకర్షిస్తున్నామని సీఎం తెలిపారు. 18 నెలల్లో 25 పాలసీలను తీసుకువచ్చి పరిశ్రమలను, పెట్టుబ డులను తీసుకువస్తున్నామన్నా రు. ప్రతీ నెలా ఎస్ ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియ చేస్తున్నామని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారని.. ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదని ముఖ్యమంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించ తగలు గుతారా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారని.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం.. చేసి చూపిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చామని.. దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని వెల్లడించారు. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించిందన్నారు. అందుకే ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌ను అమలు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## నకిలీ మద్యం కేసు : జోగి బ్రదర్స్‌కు దక్కని ఊరట

**అమరావతి, డిసెంబర్ 18 (నినాదం) :** నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్ (ఎ7), ప్రదీప్ దాస్ ( ఎ8), కళ్యాణ్ ( ఎ12), రవి (ఎ4), శ్రీనివాస్ తిరుమలశెట్టి (ఎ13), శ్రీనివాస్ రెడ్డి (ఎ11), సతీష్ (ఎ17) లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావు (ఎ1)తోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు (ఎ2)తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి ఈ రోజుతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హాజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్‌ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. అయితే తమను నెల్లూరు కోర్టు నుంచి విజయవాడ కోర్టుకు మార్చాలంటూ వీరు కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మధ్యాహ్నం విచారిస్తామని ఎక్సైజ్ కోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది.

# రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేలా దిశానిర్దేశం

**రెండ్రోజులు కలెక్టర్ల సదస్సులో సీఎం సూచనలు**
**సమావేశ వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**



**అమరావతి, డిసెంబర్ 18 (నినాదం) :** రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారని సమాచారశాఖ మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ప్రజల్లోకి ప్రభుత్వ నిర్ణయాలను తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసకున్నట్టు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సమావేశం జరిగిందని మంత్రి వెల్లడించారు. కలెక్టర్ల మధ్య అభివృద్ధి, సంక్షేమంలో పోటీ తత్వాన్ని పెంపొందించేలా సమావేశాల్లో చర్చలు జరిగాయన్నారు. ప్రజలకు వేగంగా సుపరిపాలన అందించేలా, పలు సమస్యల పరిష్కారించేలా సమావేశం జరిగిందన్నారు. 18 నెలలల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి, సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరిపినట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో అమలుచేసే ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలుచేయాలని సిఎం ఆదేశించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. పీజీఆర్ఎస్‌లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్న మంత్రి... ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని సిఎం ఆదేశించినట్లు తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సీఎం గట్టిగా ఆదేశించారని తెలిపారు. రీసర్వే, 22ఏ, పాస్ బుక్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో తమకు దక్కని భూములను 22ఏలో చేర్చి ప్రజలను ఇబ్బందులు పెట్టారని, లింక్ డాక్యుమెంట్లు అంటూ ఇబ్బంది పెట్టకుండా అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లతో సమస్య పరిష్కరించాలని ఆదేశించినట్లు వివరించారు. వివాదాలు, గొడవలు సృష్టించే వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నేరాల 5.5 శాతం తగ్గాయని సీఎం తెలిపారని, 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని డీజీపీ నివేదించినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని, క్రైం రేట్ ను తగ్గించాలని ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి తెలిపారు. సోషల్ మీడియాలో కించపరిచేవారు, అరాచకాలు చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

## సంఖ్యాబలం ఉండడంతోనే అవిశ్వాసం

**మేయర్ స్రవంతిపై అవిశ్వాసంపై కోటంరెడ్డి**

**నెల్లూరు, డిసెంబర్ 18 (నినాదం) :** సంఖ్యాబలం ఉండటంతో మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ మేయర్‌గా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రూప్‌కుమార్‌కు ఎమ్మెల్యే కోటంరెడ్డి, కార్పొరేటర్లు, నేతలు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవిశ్వాసం పెట్టిన తర్వాత స్రవంతి రాజీనామా చేశారని.. రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. కౌన్సిల్ మీటింగ్‌లో కూడా సభ్యులు ఆమె రాజీనామాను ఆమోదించారన్నారు. కొత్త మేయర్ వచ్చే వరకు ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్ కుమార్ ఉంటారని... ఆయన కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలిచేలా పనిచేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అవిశ్వాసంతో తమకు సంబంధం లేదని వైసీపీ జిల్లా నేతలు చెబితే... ఓ కమెడియన్ వచ్చి హంగామా చేశారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ అన్నారు. తోలు బొమ్మలాటలో కేటుగాళ్లులాగా వచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. కిక్ ఉండాలంటూ కొందరిని లాక్కునే ప్రయత్నం చేసి, నవ్వుల పాలయ్యారన్నారు. చట్టం గురించి అవగాహన లేని కొంత మంది అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త మేయర్ ఎన్నిక చట్ట ప్రకారం జరుగుతుందని తెలిపారు. కొత్త మేయర్ వచ్చే వరకు తాత్కాలిక మేయర్ ఉంటారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ పేర్కొన్నారు.

# జగన్ ఓ విజిటింగ్ పొలిటీషియన్

**పీపీపీ మోడల్‌పై అవగాహనారాహిత్యం**
**కోటి సంతకాల సేకరణ పేరుతో కొత్త డ్రామాలు**
**ఆసుపత్రులను నిర్మించిన వారిని జైలుకు పంపుతామనడం అజ్ఞానం**
**దమ్ముంటే మంత్రిగా తనను జైలుకు పంపాలని సవాల్**
**మీడియా సమావేశంలో జగన్ తీరుపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం**



**అమరావతి, డిసెంబర్ 18 (నినాదం) :** రాష్ట్రంలో ఒక విజిటింగ్ పొలిటీషియన్ అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ విమర్శించారు. కావాలని బలప్రదర్శనలు చేయడం ఆయనకు రివాజుగా మారిందన్నారు. గవర్నర్‌ని కలిసి కోటి సంతకాల సేకరణ అంటూ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై మంత్రి సత్యకుమార్ మండిపడ్డారు. ఈ మేరకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఖరిపై మంత్రి సత్య కుమార్ నిప్పులు చెరిగారు. ఈ రోజు అన్ని పరిధిలు దాటి చింత చచ్చినా పులుపు చావలేదన్న విధంగా ఆయన వ్యవహరించారని విమర్శించారు. మెడికల్ కాలేజీలో ఎవరైనా కన్‌స్ట్రక్షన్‌కు తీసుకుంటే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత జైలుకు పంపుతాననడం అత్యంత హేయమైన వ్యాఖ్యలుగా ఆయన అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలు ఆయన సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు. మీకు ధైర్యం ఉంటే ఈ శాఖను నిర్వహిస్తున్న తనను జైలుకు పంపాలని మాజీ సీఎం జగన్‌కు మంత్రి సత్యకుమార్ సవాల్ విసిరారు. ఈ విషయంలో ధైర్యం ఉంటే సీబీఐ విచారణ కోరండని సూచించారు. మీకు ధైర్యం ఉంటే తనను న్యాయస్థానాలు ద్వారా జైలుకు పంపాలని మాజీ సీఎం జగన్‌కు స్పష్టం చేశారు. వైద్య కళాశాలల నిర్మాణం కోసం ముందుకు వస్తున్న సంస్థలను బెదిరించడం సరికాదని వైఎస్ జగన్‌కు ఆయన హితవు పలికారు. 30 కేసులకుపైగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి .. ఒక జైలు జీవి ఇలాంటి అసత్య ప్రచారం చేయడం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. ఈ తరహా అహంకారపూరిత వ్యాఖ్యల వల్లే మిమ్మల్ని ఎన్నికల్లో ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. ప్రభుత్వంలో ఏమైనా లోపభూయిష్ట విధానం ఉంటే దాని గురించి మాట్లాడాలంటూ జగన్‌కు సూచించారు. పిపిపి మోడల్‌లో ఇవ్వడం తప్పయితే.. మరి 108ను ఎలాంటి రూల్స్ పాటించకుండా అరబిందోకు పిపిపి మోడ్‌లో ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించారు. వాటిని విస్మరించి వీటిని తప్పని చెప్పడం ఏమిటని వైఎస్ జగన్‌ను నిలదీశారు. గతంలో మీరు నడిపిన ఆరోగ్యశ్రీ, క్యాథలాబ్‌లను కూడా పిపిపి అంటారా? అని సందేహం వ్యక్తం చేశారు. ఈ 18 నెల్లల్లో పేదల వైద్యం కోసం ఎన్టీఆర్ వైద్య సేవల పేరుతో రూ. 6 వేల కోట్లు ఖర్చు చేశారని వివరించారు. వైఎస్ జగన్ ఈ రకంగా మాట్లాడడం వాస్తవానికి దూరంగా ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేసిన నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని పార్టీ అధిష్టానం రాజీనామా చేయించిందే కానీ.. మెడికల్ కాలేజీల అంశంలో కాదని ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ వివరించారు. స్కాలర్‌షిప్‌ల విషయంలోనూ పెద్ద స్కాం చేశారని.. తమ తప్పును కప్పిపుచ్చడానికి ఈ తప్పులు వెతుకుతున్నారన్నారు. 420 పడకల ఆసుపత్రుల నిర్మాణానికి ఎక్కువ నిధులు కేటాయించారని.. వారు ప్రస్తుతం అవినీతి అని ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రులు మెడికల్ కాలేజిలకు రూ.125 కోట్లు ఖర్చు అవుతుందంటున్నారన్నారు. ఈ రోజు సైతం జగన్ చెప్పిందే చెబుతున్నారని తెలిపారు. స్థాయి సంఘం కూడా ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో పిపిపికి వెళ్లడం తప్పు లేదని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. పిపిపి అనేది ఎన్డీఏ ప్రభుత్వ విధానం..100 మంది జగన్మోహన్ రెడ్డిలు కట్టగట్టుకుని వచ్చినా ఎవర్నీ ఏం చేయలేరని స్పష్టం చేశారు. రూ. కోటి 40 లక్షల కుటుంబాలకు రూ. 25 లక్షల వరకూ వైద్యం అందాలని ఎన్డీఏ ప్రయత్నం చేస్తుందని వివరించారు. అందుకు కొన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. జగన్ ఈ పరిస్థితి నుంచి బయటకు రాకుంటే.. వచ్చే ఎన్నికల్లో ఆయన పార్టీకి ఇప్పుడు వచ్చినన్ని సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. జగన్ ఏదీ చేయడు తాటాకు చప్పుళ్లు చేస్తాడని వ్యంగ్యంగా అన్నారు. కాలేజిలు నిర్మాణం ఉండకూడదు.. విద్యార్థులకు సీట్లు రాకూడదు... పేదలకు వైద్య అందకూడదనేది వైఎస్ జగన్ నినాదంలా ఉందంటూ ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితి చూస్తే.. ఆత్మనూన్యతా భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారన్నారు. ఇది ఒక రకమైన మానసిక స్థితి అని చెప్పారు. తొందరగా ట్రీట్‌మెంట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. పిపిపి మోడ్‌లో ప్రభుత్వాసుపత్రులు రావడం వల్ల పేద విద్యార్థులకు సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పిపిపి మోడ్‌ను ప్రైవేటైజేషన్ అంటూ ఆయన సేకరిస్తున్నవి కోటి సంతకాలు కావని.. అవి కోడి గీతలంటూ ఎద్దేవా చేశారు. జగన్మోహన రెడ్డి పాలనలో ఐదు సంవత్సరాల్లో ఆయుష్ ప్రతిపాదనలు సైతం కేంద్రానికి పంప లేదని గుర్తు చేశారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాకు రూ. 300 కోట్లు ఖర్చు కాలేదన్నారు. అది కేంద్ర ప్రభుత్వం కార్యక్రమం అని.. అందుకు నిధులు కేంద్రం నుండి వచ్చాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్‌లు

### గంట్యాడ దర్బార్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, డిసెంబర్ 18 (నినాదం) :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లాలోని గంట్యాడ మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లో సామాన్య ప్రజల నుంచి వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అధికార యంత్రాంగం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్యహించటం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి 124 అర్జీలు వచ్చాయన్నారు. రెవిన్యూ, విద్యుత్, పెన్షన్లు, ఉపాధి అవకాశాల గురించిన అర్జీలు ప్రజలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటికి పరిష్కారం చూపాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 22ఎ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత

**కావాలనే కొందరు భూవివాదాలు సృష్టించే యత్నం**
**విశాఖ, అనకాపల్లి తదితర జిల్లాల్లో భూ కబ్జాలపై చర్యలు**
**భూ వ్యవహారాల్లో రాజకీయ నేతల జోక్యం సహించం**
**కలెక్టర్ల సదస్సుల్లో సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు**



**అమరావతి, డిసెంబర్ 18 (నినాదం) :** 22ఎ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపై తొలి ఎజెండాగా చేపడతామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవివాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధికారులకు సీఎం చంద్రబాబు సూచిం చారు. అలానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు నేరుగా ఓనర్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలు, 22ఎ భూములపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు తెలిపారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సీఎం తెలిపారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు నియంత్రించండని, భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోండని ఎస్పీలకు చంద్రబాబు ఆదేశించారు. అలానే విశాఖలో భూ వివాదాల్లో నేతల జోక్యంపై డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తావించారు. భూ వివాదాల్లో కొందరు రాజకీయ నేతల జోక్యం ఉంటోందని, ఆ అంశంలో తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి పవన్ కల్యాణ్ తెచ్చారు. డిప్యూటీ సీఎం తెలిపిన అంశంపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూ వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

**పోలీసింగ్ అంటే భయం ఉండాల్సిందే**
**క్రైమ్ రేట్ ఎక్కువగా ఉన్న జిల్లాలను సమీక్షించాలి**
**రెండోరోజు కలెక్టర్ల సదస్సులో శాంతిభద్రతలపై చంద్రబాబు**

**అమరావతి, డిసెంబర్ 18 (నినాదం) :** రాష్ట్రంలో శాంతి భద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు. పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండోరోజు శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు అధికమయ్యాయో విశ్లేషించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అలాగే మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని.. మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని వివరించారు. అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని ఆయన సోదాహరణగా వివరించారు. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పారు. డీహెచ్ఎంఎస్.. ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న ఈ సమావేశంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు వివరించారు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామన్నారు. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు.

# వైఎస్ జగన్‌తో మాజీ ఎమ్మెల్యే భేటీ

**పత్తికొండ, డిసెంబర్ 18 (నినాదం) :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఉద్యమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి భేటీ అయ్యారు . అనంతరం ఆమె మాట్లాడుతూ సేకరించిన ప్రజాభిప్రాయ ప్రతులను తాడేపల్లి నుంచి లోక్ భవన్‌కు పంపించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. అయితే అంతకుముందు తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్తలతో జగన్ సమావేశం నిర్వహించారు. దీంతో ఆయన్ను పత్తికొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త కంగాటి శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

**ప్రజాదర్బార్‌లో మంత్రి కొండపల్లి**



**విజయనగరం, డిసెంబర్ 18 (నినాదం) :** ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్యహించడం జరుగుతోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గంట్యాడలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లాలోని గంట్యాడ మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లో సామాన్య ప్రజల నుంచి వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అధికార యంత్రాంగం సామాన్య ప్రజల సమస్యల పరిష్కా రం కోసం అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమ స్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్యహించటం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి 124 అర్జీలు వచ్చాయన్నారు. రెవిన్యూ, విద్యుత్, పెన్షన్లు, ఉపాధి అవకాశాల గురించిన అర్జీలు ప్రజలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటికి పరిష్కారం చూపాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కా రం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అల్లుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

**నంద్యాల, డిసెంబర్ 18:** జిల్లాలోని నందమూరి నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. చాకలి గుర్రప్ప అనే వ్యక్తిని భార్య హతమార్చింది. కుటుంబ కలహాల నేపథ్యంలో అల్లుడితో కలిసి.. భర్త గొంతు నులిమి చంపినట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నంద్యాల ఏఎస్పీ ఎం.జావళి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు. విచారణలో భాగంగా మృతుని భార్య పౌర్ణమిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గుర్రప్ప మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అల్లుడు పరారీలో ఉన్నాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఆ పదిమందిని బిఆర్‌ఎస్ ఆహ్వానించాలి!

సంపాదకీయం

ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్‌ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్‌ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్‌ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడిరది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్‌ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్‌ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు బిఆర్‌ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్‌ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్‌ఎస్ కూడా అనైతికతకు పాల్పడిరది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్‌ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్‌ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్‌ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్‌ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

# పల్లె వర్సెస్ పట్టణం?!



**తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు ఒక క్లిష్టమైన మలుపు వద్ద నిలిచి ఉంది, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికలలో గ్రామీణ ఓటర్లు ఇచ్చిన తీర్పు అధికార పార్టీకి మింగుడు పడటం లేదని, అందుకే ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలను వాయిదా వేసేందుకు కుట్ర జరుగుతోందని ప్రతిపక్షాలు గట్టిగా విమర్శిస్తున్నాయి. గెలిచిన సర్పంచులు డిసెంబర్ 22న ప్రమాణ స్వీకారం చేయబోతుండగా, వెంటనే వెలువడాల్సిన డిసెంబర్ 25 నాటి ఎంపిటీసీ షెడ్యూల్‌ను పక్కన పెట్టి మున్సిపల్ ఎన్నికల వైపు ప్రభుత్వం మొగ్గు చూపడం గమనార్హం. పల్లెల్లో పెల్లుబుకుతున్న అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు 126 మున్సిపాలిటీల్లో ఎన్నికలను ముందుగా నిర్వహించి, పట్టణ ఓటర్లను మేనేజ్ చేయవచ్చనే అంచనాతో సర్కార్ ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ "పల్లె వర్సెస్ పట్టణం" వ్యూహం ప్రభుత్వ అభద్రతా భావానికి నిదర్శనమని, క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి తప్పించుకోవడానికే ఇటువంటి ఎత్తుగడలు వేస్తున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు.**

రైతు సంక్షేమం.. గ్రామీణ తెలంగాణలో ప్రభుత్వంపై వ్యతిరేకత రావడానికి ప్రధాన కారణం రైతులకు ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారడమేనని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందకపోవడం, రుణమాఫీ ప్రక్రియలో అనేక సాంకేతిక సాకులు చూపి లక్షలాది మంది రైతులను అనర్హులుగా ప్రకటించడం పల్లెల్లో ఆగ్రహానికి దారితీసింది. మహారాష్ట్రలోని చంద్రాపూర్ రైతు రోషన్ సదాశివు కేవలం ఒక లక్ష రూపాయల అప్పుతో మొదలై, అది 74 లక్షలకు చేరడంతో తన కిడ్నీని 8 లక్షలకు అమ్ముకున్న ఉదంతం ఇక్కడ చర్చనీయాంశమవుతోంది. పల్లె ఓటరు తమను నిలదీస్తాడనే భయంతోనే ప్రభుత్వం ఎంపిటీసీ ఎన్నికలను పక్కన పెట్టి పట్టణాల వైపు దృష్టి సారిస్తోందని, ఇది రైతన్నను మోసం చేయడమేనని బిఆర్‌ఎస్ మరియు బిజెపి నేతలు ధ్వజమెత్తుతున్నారు. కేవలం హైదరాబాద్ చుట్టుపక్కల మెరుపులు మెరిపిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను విస్మరించడం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఇక్కడి రైతుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు హెచ్చరిస్తున్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్ల సలహాలు లేకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసం పంటల మార్పిడి గురించి మాట్లాడటం, రైతులకు భరోసా కల్పించడంలో వైఫల్యం చెందడం పల్లెల్లో ప్రభుత్వ గ్రాఫ్‌ను గణనీయంగా తగ్గించేశాయి.

నిధుల మళ్లింపు ఆరోపణలు.. భారతదేశ రాజ్యాంగం కల్పించిన స్థానిక స్వపరిపాలన హక్కులను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని, గ్రామాలకు అందాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను దారి మళ్లిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఐదంచెల పాలనా వ్యవస్థలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే చేరాలనే నిబంధన ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆ నిధులు అందక సర్పంచులు అప్పులపాలవుతున్నారు. మరోవైపు 20 శాతం మండల పరిషత్‌లకు, 10 శాతం జిల్లా పరిషత్‌లకు అందాల్సిన వాటాను కూడా ప్రభుత్వం సక్రమంగా విడుదల చేయడం లేదని, స్థానిక ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిల్లుల చెల్లింపులో జాప్యం చేయడం వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, ఇది పల్లె ప్రజల్లో తీవ్ర అసహనానికి దారితీసిందని విశ్లేషకులు చెబుతున్నారు. పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీలు మరియు కనీస వసతులు కల్పించలేని ప్రభుత్వం, పట్టణాల్లో భారీ ప్రాజెక్టుల పేరుతో కాలయాపన చేస్తోందని, ఇది ప్రాంతీయ వివక్షను పెంచడమేనని ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నారు. అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామాల అభివృద్ధి జరగాలన్న లక్ష్యం కాగితాలకే పరిమితమైందని, స్థానిక సంస్థలకు పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని వారు వాదిస్తున్నారు.

ప్రచార ఆర్భాటాలు.. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని చెబుతూనే, ప్రచార ఆర్భాటాల కోసం సుమారు 100 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వం వృథా చేస్తోందని ప్రతిపక్షాలు ఘాటుగా విమర్శిస్తున్నాయి. అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ పర్యటన కోసం సింగరేణి సంస్థ నుండి 10 కోట్లు, ఎంసిహెచ్‌ఆర్డి లో ప్రత్యేక కోర్టు కోసం 5 కోట్లు మళ్లించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల భవనాలు కూలిపోతున్నా, ఆసుపత్రుల్లో మందులు లేకపోయినా పట్టించుకోని ప్రభుత్వం, కేవలం బ్రాండింగ్ పేరుతో ఇటువంటి ఆడంబరాలకు ప్రాధాన్యత ఇవ్వడం దారుణమని వారు మండిపడుతున్నారు. మెస్సీ విడుదల చేసిన వీడియోలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆడిన దృశ్యాలు లేకపోవడం, కేవలం ఫోటోల కోసమే కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును ధారపోశారనడానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. పట్టణాల్లో ఇటువంటి మెరుపులు మెరిపించి ఓట్లు రాబట్టుకోవాలనే వ్యూహం పల్లె ప్రజలను అవమానించడమేనని, ప్రజల పన్నుల సొమ్ముకు జవాబుదారీతనం లేకపోవడం ప్రభుత్వ నిరంకుశ ధోరణికి పరాకాష్ట అని ప్రతిపక్ష నేతలు నిలదీస్తున్నారు.

బీసీ రిజర్వేషన్ల వివాదం.. బీసీ కుల గణన మరియు రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పట్ల కూడా ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు 50 శాతం లోపు నిబంధనల పేరుతో కాలయాపన చేయడం వెనుక బీసీ ఓట్లు చేజారిపోతాయనే భయం దాగి ఉందని వారు విమర్శిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎంపిటీసీ మరియు జెడ్పిటీసీ ఎన్నికల్లో గట్టి గుణపాఠం తప్పదని భావించే ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల సాకుతో తప్పించుకుంటోందని ఆరోపణలు వస్తున్నాయి. సామాజిక న్యాయం గురించి మాట్లాడే నాయకులు క్షేత్రస్థాయిలో అధికారాల బదలాయింపుకు వచ్చేసరికి వెనకడుగు వేయడం వారి ద్వంద్వ విధానాలకు నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ, వారిని కేవలం ఓటు బ్యాంకుగా వాడుకోవాలని చూడటం సమంజసం కాదని, రాబోయే ఎన్నికల్లో బీసీలు తగిన బుద్ధి చెబుతారని ప్రతిపక్ష నేతలు హెచ్చరిస్తున్నారు.

ప్రజల అంతిమ తీర్పు.. మొత్తానికి "పల్లె వర్సెస్ పట్టణం" అనే సమీకరణం ద్వారా తెలంగాణ రాజకీయాలను రెండుగా చీల్చాలని ప్రభుత్వం చూస్తోందని, ఇది అభివృద్ధికి ఎంతమాత్రం మంచిది కాదని ప్రతిపక్షాలు స్పష్టం చేస్తున్నాయి. పల్లెల్లో వైఫల్యాలను పట్టణాల్లో ప్రచారాలతో కప్పిపుచ్చలేరని, ఓటరు ప్రతి అంశాన్ని నిశితంగా గమనిస్తున్నారని వారు హెచ్చరిస్తున్నారు. స్థానిక ఎన్నికలను నిర్ణీత సమయంలో నిర్వహించకుండా, తమకు అనుకూలమైన చోట మాత్రమే ముందుగా జరపాలని చూడటం ప్రజాస్వామ్య వ్యవస్థపై సర్కారుకు ఉన్న అపనమ్మకాన్ని సూచిస్తోంది. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా, కేవలం అధికారాన్ని కాపాడుకోవడం కోసమే వ్యూహాలు పన్నుతున్నారని, ఇది అంతిమంగా ప్రభుత్వ పతనానికే దారితీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పల్లె ఓటర్లు ఇప్పటికే తమ నిరసనను వ్యక్తం చేశారని, ఇప్పుడు పట్టణ ఓటర్లు కూడా వాస్తవాలను గ్రహించి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని ప్రతిపక్షాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఏ ప్రభుత్వం కూడా ప్రజల ప్రాథమిక సమస్యలను విస్మరించి చిరకాలం అధికారంలో ఉండలేదని, రాబోయే తీర్పు ఈ విషయాన్ని మరోసారి నిరూపిస్తుందని వారు స్పష్టం చేస్తున్నారు.

**ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**(9640466464)**



# సభలో విపక్షం తీరు దారుణం

## ప్రతులను చించివేయడం సభను అవమానించడమే
## కేంద్రమంత్రులు బఘేల్, చిరాగ్ పాశ్వాన్

న్యూఢిల్లీ, నినాదం: కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# మహాత్ముడిని అవమానించారు

## రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రియాంక

న్యూఢిల్లీ, నినాదం: మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

# పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

## పసుపు బియ్యంపై ప్రమాణాలు – ఒకటి రెండు ఓట్లతో ఓటమి..గెలుపు
## – టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు

హైదరాబాద్, నినాదం: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి. ఒకే కుటుంబంలో కొందరు పరస్పరం పోటీ పడ్డారు. డబ్బులు ఇచ్చిన ఓటేయలేదని కొందరు ఆక్రోశించారు. పసుపు బియ్యం పట్టుకుని ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌం టింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. బైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్‌ఎస్ బలపర్చిన అభ్యర్థి డెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన డెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ బలపరిచిన డెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్‌ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్‌ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది.

# డీలిమిటేషన్ ప్రక్రియతో..

## రూపుమారిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముఖచిత్రం




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రేటర్ లో విలీనం కావడం వల్ల మౌలిక సదుపాయాల కల్పన పారిశుద్ధ్యం తాగునీరు వంటి సేవలు మెరుగుపడతాయి. సికింద్రాబాద్ తూర్పు నుండి సికింద్రాబాద్_ కొంపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తవుతాయి. ఇది ఉత్తర హైదరాబాదులో ట్రాఫిక్ రద్దీని ఘనంగా తగ్గిస్తుంది. గ్రేటర్ లో విలీనం ఆయన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అర్బన్ డెవలప్మెంట్ కింద ఇచ్చే నిధులు సులువుగా లభ్యమవుతాయి. ఇప్పటికే మేడ్చల్ జిల్లా గ్రామాలు లేని జిల్లాగా రూపుదిద్దుకొంది. మేడ్చల్ జిల్లా పరిధిలో ఇప్పటికే నాలుగు శాసనసభ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నాయి. వీటి ఆధారంగా జిల్లాలో పది మున్సిపాలిటీలు నాలుగు కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిని మినహాయిస్తే కేవలం 34 గ్రామపంచాయతీలు మాత్రమే ఉండగా వాటిని కూడా కలిపి మూడు కొత్త మున్సిపాలిటీలుగా అలియాబాద్ ముడిచింతలపల్లి ఎల్లంపేటగా మార్చారు. దీంతో మేడ్చల్ జిల్లా ఇకపై గ్రామాలు లేని జిల్లాల అవతరించింది. మేడ్చల్ మల్కాజ్గిరి మరియు సంగారెడ్డి జిల్లాల ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఆనుకొని ఉన్న 27 యు ఎల్ బి లు ఉన్నాయి.

మేడ్చల్ జిల్లా చరిత్ర: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధికారికంగా 2016 అక్టోబర్ లో ఏర్పడింది. గ్రామీణ పట్టణ సాంస్కృతుల సమ్మేళనం. ఈ జిల్లా పూర్వపు రంగారెడ్డి జిల్లా నుండి విభజించబడి వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఏర్పడ్డాయి. పూర్వం సికింద్రాబాద్ ప్యారడైజ్ బాలమ్రాయి నుండి మొదలు కొని సిద్దిపేట శివారు దాకా విస్తరించిన దట్టమైన అడవి ప్రాంతాన్ని "మేడిచర్ల "గా వ్యవహరించేవారు. వ్యాపారులు నాగపూర్ ఆదిలాబాద్ చేరడానికి ఈ మేడ్చల్ ప్రాంతం విడిది కేంద్రంగా ఉండేది. మేడి చెట్లు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతానికి ఒక సాధువు దాహంతో వచ్చి తన స్వహస్తాలతో చల్మా తోడి తన దాహాన్ని తీర్చుకున్నాడని అప్పటి నుండి ఈ ప్రాంతాన్ని మేడి+ చెలిమి మేడ్చల్ అనే పేరు స్థిరపడినట్టు స్థానికులు చెబుతున్నారు. కాకతీయుల కాలంలో మేడ్చల్ సైనిక సరిహద్దు కేంద్రంగా ఉండేది. నిజాం కాలంలో రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులుగా ఉన్న గులాబ్ యం జానీ మరియు ప్రాచీన పరిశోధకులు ఔరంగాబాద్ కలెక్టర్ నవాబ్ బహుదూర్ మేడ్చల్ ని దట్టమైన అటవీ ప్రాంతంగా పేర్కొన్నాడు. 1806లో నిజాం పాలకులు బ్రిటిష్ సైన్యం మధ్య కుదరడం ఒప్పందంలో భాగంగా ప్రత్యేకంగా ఒక ప్రాంతాన్ని వారు ఏర్పాటు చేసుకోవడానికి నాటి ప్రెసిడెంట్ హోమ్ మూడవ అసఫ్జాహి పాలకుడు సికిందర్ జాకు చేసిన విజ్ఞప్తి కారణంగా లష్కర్ ఏర్పడింది. లస్కర్ అనగా సైనిక స్థావరం అని అర్థం. కాలక్రమమైన ఆవే సికింద్రాబాద్ శివార్ ప్రాంతం అయ్యింది. నేడు మేడ్చల్ జిల్లాలోని కంటోన్మెంట్ ప్రాంతంగా భారత సైన్యానికి ఆవిపట్టుగా ఉంది. అల్వాల్, బొల్లారం, బోయిన్పల్లి తదితర ప్రాంతాల్లో ఆయా సైన్య విభాగాల ముఖ్య కేంద్రాలు శిక్షణ కేంద్రాలు సాంకేతిక విద్యాలయాలు ఏర్పడ్డాయి.

జిల్లాలోని మండలాలు: ఆల్వాల్ బాచుపల్లి బాలానగర్ దుండిగల్ గండి మైసమ్మ ఘట్కేసర్ కాప్రా కీసర కూకట్పల్లి మల్కాజ్గిరి మేడ్చల్ మేడిపల్లి కుత్బుల్లాపూర్ షామీర్పేట ఉప్పల్ మూడు చింతలపల్లి మొత్తం 15 మండలాలు ఉన్నాయి.

ప్రముఖ జాతరలు: మేడ్చల్లో కైతారమ్మ జాతర సూరారంలోని గండి మైసమ్మ జాతర గాజులరామారంలోని చిత్తారమ్మ జాతర ఘట్కేసర్లో మైసమ్మ గట్టు జాతర మొదలగునవి జిల్లాలో జరిగే ప్రముఖ జాతరలు.

కీసర: ఈ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కీసర హైదరాబాద్ నగరానికి 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ క్షేత్రంలో శ్రీరామలింగేశ్వర స్వామి కొలువై ఉన్నాడు. కీసరగుట్ట కీసర గిరి అని కూడా వ్యవహరిస్తారు. బ్రాహ్మణుడైన రావణుని వధించినందుకు ప్రాయశ్చిత్తంగా శ్రీరాముడు ఇక్కడ సైకత లింగం ప్రతిష్ఠించాడని కాశీ నుంచి సమయానికి హనుమంతుడు శివలింగంతో తిరిగి రాకపోవడంతో తన స్వహస్తాలతో చేసిన శివలింగానికి పూజలు చేశాడని అందుకే స్వామికి రామలింగేశ్వరుడు అనే పేరు వచ్చిందని కథనం.

జిల్లా పారిశ్రామిక వాడలు: జీడిమెట్ల పారిశ్రామిక వాడ రెండు బాలానగర్ పారిశ్రామిక వాడ మూడు చర్లపల్లి పారిశ్రామిక వాడ నాలుగు ఉప్పల్ పారిశ్రామిక వాడ మల్లాపూర్ ఆర్ కుషాయిగూడ పారిశ్రామిక వాడ. జిల్లాలోని ప్రభుత్వ రంగ సంస్థలు: హెచ్ఎంటి జీడిమెట్ల ఎన్ఆర్ఐసి బాలాపూర్ హెచ్ఐఎల్ బాలనగర్ ఎన్జిఆర్ఐ ఉప్పల్ సిఎస్ఐఆర్ఐసిటి ఉప్పల్ ఎన్ఎఫ్సీ మౌలాలి ఈసీఐఎల్ కుషాయిగూడ సిపిఆర్ఐ ఉప్పల్ ఐడిపిఎల్ బాలానగర్ చర్లపల్లి.


జిల్లాలోని వ్యవసాయం: జిల్లా మొత్తం విస్తీర్ణంలో 36% భూమిని వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ భూములు పారిశ్రామిక వాడలు కాలనీలు వేగంగా మార్పు చెందుతున్నాయి. దాదాపు 18% భూమి వ్యవసాయ తల వినియోగంలో ఉంది అటవీ విస్తీర్ణం 89.1 9 చదరపు కిలోమీటర్లు.

జిల్లా భౌగోళిక విస్తీర్ణం: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రెవెన్యూ గ్రామాల సంఖ్య 169 ఉండగా రెవెన్యూ మండలాలు 15 ఉన్నాయి. రెవిన్యూ డివిజన్లో రెండు ఉన్నాయి. గ్రామ పంచాయతీలు 61 ఉన్నాయి. మండల ప్రజాపరిషత్తులు ఐదు ఉన్నాయి. జిల్లా ప్రజా పరిషత్తులు ఒకటి పురపాలక సంస్థలు 9 మహానగరక పాలక సంస్థలు నాలుగు ఉన్నాయి. జనాభా మొత్తం 2011 ప్రకారం 24, 60095, ఇందులో శ్రీ జనాభా 12 లక్షల 32 వేలు పురుష జనాభా, 12 లక్షల 56వేల 883 స్త్రీ జనాభా,, ఈ విధమైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డి లిమిటేషన్ లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలవడంతో మేడ్చల్ జిల్లా రూప చిత్రమే మారిపోయిందటంలో సందేహం లేదు.

**పందిరి: శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం) పిజిడిసిజె (జర్నలిజం) ఉస్మానియా**

## ఈ పండ్లను తింటే మీకు అసలు...
# క్యాన్సర్ రాదు
### క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి

ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు. జీవన విధానంలో మార్పులు, ధూమ పానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకో వడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వ డం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడు తున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధ పడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.



**మామిడి, నేరేడు..**

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

**ఉసిరి, మారేడు..**

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

**పనస, వాక్కాయలు..**

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

# ఎదురొడ్డి నిలబడేలా



పిల్లలు-యువతలో ఆత్మహత్యలు పెరుగుతుండటం.. ఆందోళన కలిగిస్తున్నది. 2023లో 13,892 మంది విద్యార్థులు సూసైడ్ చేసుకున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతున్నది. అంతేకాదు.. దేశంలోని టీనేజర్లలో 22 శాతం మంది క్లినికల్ డిప్రెషన్‌తో బాధపడుతున్నారని లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్‌ఈస్ట్ ఆసియా జర్నల్ – 2024 అధ్యయనం తేల్చింది. ఈ క్రమంలో పిల్లల్ని మానసికంగా దృఢంగా తయారుచేయాల్సిన అవసరం ఉన్నది. నేటితరం పిల్లలు మునుపటికంటే ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటు న్నారు. చదువులో పోటీ, సోషల్ మీడియా ప్రభావం, కుటుంబ అంచనాలు.. ఇవన్నీ వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీటన్నిటినీ సమర్థంగా ఎదుర్కోవాలంటే.. పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఇందుకోసం.. బాల్యం నుంచే వారిని మానసికంగా దృఢంగా తయారుచేయాలి. అందుకు ఈ సలహాలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. ముందుగా పిల్లల భావోద్వేగాలను తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలి. వారు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి అవకాశం ఇవ్వాలి. కోపం, విచారం లాంటివి ఎదురైనప్పుడు ఎలా ప్రవర్తించాలో నేర్పించాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేలా చూడాలి. అలాగే, పరిస్థితులకు అనుకూలంగా ఎలా వ్యవహరించాలో.. వాస్తవికంగా ఎలా ఆలోచించాలో అవగాహన కల్పించాలి. అప్పుడే వారిలో సానుకూల దృక్పథం అలవడు తుంది. పిల్లలకు బాల్యం నుంచే ఆరోగ్యకర మైన అలవాట్లు నేర్పించాలి. పోషకాహారం తీసుకోవడంతోపాటు ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారాన్ని దూరం పెట్టేలా వారిని ప్రోత్సహించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం వంటివి కూడా పిల్లల మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతాయి. ఇక వ్యాయామం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా, మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. చిన్నచిన్న సమస్యలు వారినే పరి ష్కరించుకోవాలని చెప్పాలి. సమస్యలు ఎదురై నప్పుడు సమర్థంగా ఎదుర్కొనే ధైర్యం ఇవ్వాలి. అప్పుడే వారు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సవాళ్లనైనా స్వీకరిస్తారు. ఆత్మవిశ్వాసంతో ఉండగలుగుతారు. తల్లిదండ్రులను గమనిం చడం ద్వారానే పిల్లలు ఎక్కువగా నేర్చుకుం టారు. వివిధ పరిస్థితులలో ఎలా ప్రవర్తించాలో మిమ్మల్ని చూసే అనుకరిస్తారు. మీ అలవా ట్లను, మీ లక్షణాలను గ్రహించే.. వాటికి అను గుణంగా ప్రవర్తిస్తుంటారు. కాబట్టి, మీ చర్యలు, పరిస్థితులు- సంఘటనలకు మీరు స్పందించే తీరును ఒకసారి బేరీజు వేసుకోండి. మీ అలవాట్లలో ఏవైనా లోపాలు ఉంటే.. వెంటనే సరిదిద్దుకోండి. మీరే మీ పిల్లలకు రోల్ మోడల్‌గా మారండి.

క్రమశిక్షణ అంటే.. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే, వారిని దండించడం కాదు. ఆ తప్పును పునరావృతం చేయకుండా చేయడం. కాబట్టి, స్వీయ-క్రమశిక్షణ, నియంత్రణ, సమస్యల పరిష్కార నైపుణ్యాలపై సందర్భాను సారం అవగాహన కల్పించాలి. మెదడు అభివృ ద్ధికి, ఆరోగ్యానికి సాయపడే ఆహారాన్ని అందించాలి. పాఠ్యపుస్తలతోపాటు కథల పుస్తకాలు చదవడం అలవాటు చేయించాలి. దీనివల్ల భాషా నైపుణ్యాలతోపాటు వారిలో కమ్యూనికేషన్ కూడా మెరుగుపడుతుంది. వారి మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది.

# ఆరోగ్యానికి చేప నూనె

వంటల్లో ఉపయోగించే రకరకాల నూనెలు.. ఆరోగ్యానికి మంచి కన్నా చెడే ఎక్కువ కలిగిస్తాయి. అనేక పరిశోధనలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి. అందుకే, ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు నూనెలను అల్లంత దూరం పెడతారు. వాటిని అనుమానాస్పద దృష్టితోనే చూస్తారు. అయితే, శరీరానికి మేలుచేసే నూనెలు కూడా కొన్ని ఉన్నాయి. గుండె ఆరోగ్యం మొదలుకొని, పోషకాహారం వరకు.. మీ శారీరక, మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అందులో ముఖ్యమైనది.. చేప నూనె. దీని ప్రయోజనాలు అనేకం. నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం.. చేప నూనెలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధిక శాతం లభిస్తాయి. ముఖ్యంగా, సాల్మన్, మాకేరెల్, ట్యూనా, హెర్రింగ్,



సార్డిన్ వంటి చేపలలో ఈ ఒమేగా-3 ఎక్కువగా ఉంటుంది. ఇది, మన ఆరోగ్యానికి ఎన్నోరకాలుగా ఉపయోగపడుతుంది. మూత్రపిండాల వైఫల్యంతో డయాలసిస్ తీసుకుంటున్నవారిలో హృదయ సంబంధ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటివారు చేప నూనె సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా.. గుండె జబ్బుల ప్రమాదం 43 శాతం తగ్గినట్లు న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. గుండెపోటు, స్ట్రోక్, వాస్క్యులర్ సమస్యలను తగ్గించే సుగుణాలు.. ఫిష్ ఆయిల్‌లో ఉన్నట్లు తేల్చింది. ఇక చేప నూనె సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా.. మధుమేహం నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంలో ఇవి సాయపడతాయి. చేప నూనెలోని ఔషధ గుణాలు.. మెదడు అభివృద్ధి, పనితీరును మెరుగుపరుస్తాయి. బాధ, అసంతృప్తి, భయం, అసహనం, ఉద్రిక్తత లాంటి మానసిక లక్షణాలను తగ్గిస్తాయి. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ.. కీళ్లు, ఎముకలు బలహీనపడతాయి. నొప్పికి గురవుతాయి. ఇలాంటి సందర్భంలో ఆరోగ్యకరమైన చేప నూనెలను తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ నొప్పులు, సమస్యలను ఫిష్ ఆయిల్ సప్లిమెంటేషన్ తగ్గిస్తుందని చెబుతున్నారు.

# కరివేపాకును కాపాడుకుందాం

వాతావరణ మార్పులు మొకలకు సవాల్‌గా మారుతాయి. చలికాలంలోనైతే తగినంత సూర్యరశ్మి అందకపోవడంతో మొకలు త్వరగా వాడిపోతాయి. ఇలా వాడిపోయే మొక్కల్లో కరివేపాకు ఒకటి. ఇది చలికాలంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుంది. ప్రతి ఇంట్లో ఉండే కరివేపాకు మొకను ఎలా రక్షించుకోవాలో తెలుసుకుందాం.. సూర్యరశ్మి లేకపోవడం వల్ల కరివేపాకు మొకలో ఎదుగుదల లోపిస్తుంది. నిరంతరం నీడలో ఉండటం మూలంగా దాని ఆకులు బలహీనంగా, పసుపు రంగులోకి మారి రాలిపోతుంటాయి. మొక్కలపై తక్కువ సూర్యరశ్మి వస్తున్నట్లయితే వెంటనే అలర్ట్ అవ్వండి. రోజులో కనీసం 5-6 గంటలు.. వాటికి సూర్యరశ్మి లభించేలా చూడండి. అప్పుడే మొక్కలో కొత్త ఎనర్జీ పుట్టుకొస్తుంది. ఇక నీరు పెట్టే విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలి. నీరు పెట్టేముందు మట్టిని తనిఖీ చేసి.. నేల పొడిగా ఉన్నప్పుడే నీళ్లు పెట్టండి. నీరు ఎక్కువగా పెడితే.. మొక బలహీనపడి కుంగిపోతుంది. పోషకాలు ఎకువగా ఉంటే.. కరివేపాకు మొక్కలు బాగా పెరుగుతాయి. ఆవు పేడ (ఎండినది) లేదా వర్మీ కంపోస్ట్‌ను కలిపిన మట్టిని వాడటం వల్ల.. మొక్కలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయి. ఇక రసాయన మందులకు దూరంగా ఉండేలా.. ఇంట్లోనే సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చు.

## మార్కెట్



జనవరి నుంచి జేఎస్‌డబ్ల్యూ
### ఎంజీ మోటార్ కార్ల ధరలు పైకి

ప్రముఖ కార్ల తయారీ కంపెనీ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తమ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కార్ల ధరలను 2 శాతం మేర పెంచుతున్నట్లు వెల్లడించింది. మోడల్‌ను బట్టి, వేరియంట్‌ను బట్టి ఈ పెంపు వర్తిస్తుందని గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ఎంజీ హెక్టార్, ఎంజీఈ జడ్ఎస్ ఈవీ, ఎంజీ గ్లోస్టర్, ఎంజీ ఆస్టర్, ఎంజీ కామెట్, ఎంజీ విండ్సర్ వంటి మోడళ్లను దేశీయ మార్కెట్‌లో ఎంజీ మోటార్ విక్రయిస్తోంది. ముడిసరకు ధరలు పెరగడం, స్థూల ఆర్థిక అంశాల కారణంగా కార్ల ధరలు పెంచాల్సి వస్తోందని కంపెనీ తెలిపింది. తాము విక్రయించే అన్ని కార్లకూ ఈ పెంపు వర్తిస్తుందని తెలిపింది. ఇప్పటికే లగ్జరీ కార్ల తయారీ కంపెనీలు మెర్సిడెస్ బెంజ్ ఇండియా, బీఎండబ్ల్యూ జనవరి నుంచి తమ కార్ల ధరలు పెంచుతున్నట్లు ప్రకటించాయి. హ్యుందాయ్, హోండా, స్కోడా సైతం 2-3 శాతం మేర ధరలు పెంచుతున్నట్లు ప్రకటించాయి. మిగిలిన కంపెనీలూ త్వరలో ఈ తరహా ప్రకటన చేసే అవకాశం ఉంది. ఒక్క మహీంద్రా మాత్రమే జనవరిలో కార్ల ధరలు పెంచడం లేదని, భవిష్యత్‌లో ఉత్పత్తి వ్యయం పెరిగితే ధరల పెంపు చేపడతామని తెలిపింది.

నాలుగోరోజూ నీరసమే..
### ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత లాభపడ్డాయి. ఆఖర్లో మళ్లీ అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుని స్వల్ప నష్టాలకు పరిమితమయ్యాయి. ఫైనాన్షియల్, టెక్నాలజీ, మెటల్ అనుబంధ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించగా.. ఆటో, మీడియా, ఫార్మా అండ్ కెమికల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 84,518.33 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,559.65) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,238.43 – 84,780.19 మధ్య కదలాడింది. చివరికి 77.84 పాయింట్ల నష్టంతో 84,481.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కేవలం 3 పాయింట్లు నష్టపోయి 26,815.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.26గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 59.82 డాలర్ల వద్ద కొనసాగు

## విదేశీ ప్రయాణికుల చేరవేతలో
# ఎయిరిండియాను మించిన ఇండిగో

మన దేశం నుంచి విదేశాలకు వెళ్లి, వచ్చే అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీ విషయంలో ఎయిరిండియా గ్రూప్‌ను ఇండిగో అధిగమించింది. 2025 జులై-సెప్టెంబరులో ఇండిగో 41.4 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసింది. ఎయిరిండియా గ్రూప్ మొత్తంగా 41 లక్షల మందితో రెండో స్థానంలో నిలిచింది. ఇందులో ఎయిరిండియా 23.8 లక్షలు, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ 17.2 లక్షల మంది చొప్పున అంతర్జాతీయ ప్రయాణికులకు సేవలందించింది. ఈ అంశంలో, ఆరేళ్లలోనే తొలిసారిగా ఎయిరిండియాను ఇండిగో అధిగమించినట్లు ఒక ఆంగ్ల వార్తా సంస్థ తెలిపింది. అహ్మదాబాద్ ఘటనతో: అహ్మదాబాద్‌లో బోయింగ్ 787 విమాన దుర్ఘటన అనంతరం, ఎయిరిండియా వాటా తగ్గింది. జూన్‌లో జరిగిన ఆ ఘటన తర్వాత అంతర్జాతీయంగా పెద్ద విమానాల కార్యకలాపాలను ఎయిరిండియా 15% తగ్గించింది. మిగతా విమానాలనూ సామర్థ్యం కంటే తక్కువగానే నడపుతున్నారు. బోయింగ్, ఎయిర్‌బస్ కొత్త విమానాల డెలివరీ ఆలస్యం అవుతుండడంతో సవాళ్లు ఎదురవుతున్నాయి. అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీ విషయంలో స్పైస్‌జెట్ (3.1 లక్షలు), ఆకాశ ఎయిర్(2.1 లక్షలు) నామమాత్రంగా



పోటీలో ఉన్నాయి. అగ్రస్థానం కొనసాగుతుందా?: శీతాకాల షెడ్యూల్ (అక్టోబరు-మార్చి)లోనూ ఎయిరిండియా గ్రూప్‌తో పోలిస్తే విమానాలు, సీట్ల విషయంలో ఇండిగో ముందు ఉందని సమాచారం. అయితే ఇండిగో విమానాలు, సీట్ల సంఖ్యను పౌర విమానయాన శాఖ సవరించొచ్చు. ఇప్పటికే షెడ్యూల్‌ను 10% తగ్గించమని ఆదేశాలు జారీ అయిన సంగతి తెలిసిందే. ఉత్తమ దేశీయ విమాన యాన సంస్థగా ఎయిరిండియా నిలిచింది. ట్రావెల్+ లీజర్ ఇండియా అండ్ సౌత్ ఏషియాస్ బెస్ట్ అవార్డ్స్ 2025లో ఎయిరిండియా ఈ పురస్కారాన్ని దక్కించు కుంది. వరుసగా రెండో ఏడాదీ సంస్థ ఈ ఘనత సాధించడం విశేషం. ప్రయాణికుల అభిప్రాయాల ఆధారంగా ఈ పురస్కారాన్ని ఇచ్చారు. ప్రయాణాల్లో సౌకర్యం, సేవా నాణ్యత, స్థిరత్వం కోసం భారత ప్రయాణికులు చూస్తున్న సమయంలోనే ఈ పురస్కారం లభించినట్లు ఎయిరిండియా తెలిపింది. ప్రయాణికులు తమపై ఉంచిన నమ్మకానికి ఈ పురస్కారం నిదర్శనమని వెల్లడించింది. విమానాశ్రయాలు, ఆన్‌బోర్డ్ విమానాల్లో రోజువారీ సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఫ్రంట్‌లైన్ సిబ్బంది కృషికి గుర్తింపు లభించినట్లు పేర్కొంది. ప్రయాణ అనుభూతిని మెరుగుపరచడంపై ఎయిరిండియా పెట్టిన దృష్టికి ఇది నిదర్శనమని కంపెనీ చీఫ్ కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ అధికారి రాజేశ్ దోగ్రా తెలిపారు

# ఎన్‌పీఎస్‌లో 80% నిధులు వెనక్కి తీసుకోవచ్చు

జాతీయ పింఛను వ్యవస్థ (ఎన్‌పీఎస్)లో ప్రభుత్వేతర చందాదార్లు బయటకు వచ్చే సమయం (ఎగ్జిట్)లో అప్పటి వరకు జమ అయిన మొత్తంలో (కార్పస్) 80% వరకు నిధులు వెనక్కి తీసుకోవచ్చని పింఛను నిధి నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (పీఎఫ్‌ఆర్‌డీఏ) వెల్లడించింది. ఇంతకు ముందు ఉపసంహరణ పరిమితి 60 శాతంగా ఉండేది. మిగిలిన మొత్తాన్ని యాన్యుటీలు కొనుగోలు చేయడానికి వినియోగించాలి. దీనిపై నెలవారీ, పీరియాడికల్ పెన్షన్ అందించే సదుపాయం ఉండేది. ఎగ్జిట్ వయసు కూడా గతంలో ఉన్న 70 ఏళ్లను ప్రస్తుతం 85 ఏళ్లకు పెంచింది. 2025 డిసెంబరు 12న తీసుకొచ్చిన పీఎఫ్‌ఆర్‌డీఏ (ఎగ్జిట్స్ అండ్ విత్‌డ్రాయల్స్ అండర్ ది నేషనల్ పెన్షన్ సిస్టమ్) (అమెండ్‌మెంట్) రెగ్యులేషన్స్ 2025 ప్రకారం, నియంత్రిత ఆర్థిక సంస్థల నుంచి పీఎఫ్‌ఆర్‌డీఏ నిర్దేశించిన పరిమితి మేరకు ఎన్‌పీఎస్ ఖాతాలపై రుణాలు తీసుకునే సదుపాయం కూడా కల్పించింది. పెన్షన్ కార్పస్ రూ.8 లక్షల్లోపు ఉంటే, చందాదారు మొత్తం వెనక్కి తీసుకునే అవకాశం కల్పించింది. ఒకవేళ వద్దనుకుంటే క్రమానుగత ఉపసంహరణకు అవకాశం ఉంది. పాక్షిక ఉపసంహరణలు కూడా గతంలో 3 సార్లు కాగా, దాన్ని నాలుగుసార్లకు పెంచింది. పదవీ విరమణ వయసు 60 ఏళ్లు దాటిన తర్వాత పాక్షిక ఉపసంహరణలు మూడేళ్ల వ్యవధితో మూడు సార్లు చేసుకోవచ్చు. యాన్యుటీ భాగాన్ని 20 శాతానికి తగ్గించడంతో నియంత్రణ సంస్థ ఎన్‌పీఎస్ చందాదార్లకు ఎంతో ప్రయోజనం కలిగించింది. వారి అవసరాలకు ఈ నిధులు వినియోగించుకోవచ్చు. ప్రభుత్వ రంగంలోని ఎన్‌పీఎస్ చందాదార్లకు ఎగ్జిట్ వయసు 75 నుంచి 85 సంవత్సరాలకు పెంచింది. వారు మాత్రం పదవీ విరమణ సమయంలో ఎన్‌పీఎస్ మొత్తం 60% ఉపసంహరించుకోవచ్చు. మిగిలిన 40 శాతంతో యాన్యుటీలు కొనుగోలు చేయాలి. 60% ఉపసంహరణ మొత్తాన్ని కూడా ఒక్కసారిగా లేదా క్రమానుగత ఉపసంహరణ విధానంలో వెనక్కి



తీసుకునే అవకాశం ఉంది. ఒకవేళ ఉపసంహరణ మొత్తం రూ.5 లక్షలు లేదా అంతకంటే తక్కువగా ఉంటే, పూర్తిగా ఏక మొత్తంలో ఎగ్జిట్ సమయంలో వెనక్కి తీసుకోవచ్చు.



ఉదయమ్స్‌లో రిలయన్స్‌కు
# మెజారిటీ వాటా

ముకేశ్ అంబానీకి చెందిన ఎఫ్ఎంసీజీ సంస్థ రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తన వ్యాపార పరిధిని క్రమంగా పెంచుకుంటోంది. వ్యూహాత్మక కొనుగోళ్లతో ముందడుగు వేస్తున్న ఆ సంస్థ.. తాజాగా తమిళనాడుకు చెందిన ఉదయమ్స్ ఆగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మెజారిటీ వాటా దక్కించుకుంది. స్నాక్స్‌తో పాటు ఇడ్లీ పిండి వంటి రెడీ టు కుక్ బ్రేక్ ఫాస్ట్ ఉత్పత్తులను మూడు దశాబ్దాలుగా విక్రయిస్తోంది. ఈ జాయింట్ వెంచర్‌లో భాగంగా ఆర్‌సీపీఎల్‌కు యాజమాన్య హక్కులు ఉంటాయి. ఉదయమ్స్ ప్రమోటర్లు మైనారిటీ వాటా కలిగి ఉంటారు. ఈ డీల్‌కు సంబంధిచిన లావాదేవీ వివరాలు వెల్లడి కాలేదు. ఉదయమ్స్ బ్రాండ్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదని రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ డైరెక్టర్ టి కృష్ణకుమార్ అన్నారు. దశాబ్దాలుగా ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందిస్తోందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా కంపెనీ సరికొత్త అధ్యాయం మొదలైందని ఉదయమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ సుధాకర్ పేర్కొన్నారు. దేశంలో ప్రాంతీయంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లను వ్యూహాత్మకంగా రిలయన్స్ కొనుగోలు చేస్తోంది. వాటిని జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్లుగా తీర్చిదిద్దుతోంది. గతంలో కొనుగోలుచేసిన క్యాంపా, ష్యూర్ వాటర్, స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్స్, సిల్ జామ్, లోటస్ చాక్లెట్స్ వంటివి ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలోనే ఉదయమ్స్‌లో మెజారిటీ వాటాను రిలయన్స్ కొనుగోలు చేసింది. టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, ఎంటీఆర్, ఐడీ ఫ్రెష్ వంటి సంస్థలకు ప్రాంతీయంగా ఈ కంపెనీ గట్టి పోటీ ఇస్తోంది.

# ఆండ్రాయిడ్ యూజర్ల కోసం ట్రూకాలర్ కొత్త ఫీచర్

ప్రముఖ కాలర్ ఐడెంటిఫికేషన్ యాప్ ట్రూకాలర్ . భారత్‌లోని ఆండ్రాయిడ్ యూజర్లకు కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. AIతో పనిచేసే వాయిస్‌మెయిల్ ఫీచర్‌ను లాంచ్ చేసింది. ఇన్‌స్టంట్ ట్రాన్స్‌క్రిప్షన్ సదుపాయంతో వస్తోంది. అంటే వచ్చిన వాయిస్ మెయిల్‌ను మీకు నచ్చిన భాషలోకి అనువదిస్తుంది. ఈ ఫీచర్‌ను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు ట్రూకాలర్ తెలిపింది. ఈ వాయిస్ మెసేజ్‌లు యూజర్ డివైజ్‌లోనే సేవ్ అవుతాయి. వాయిస్‌మెయిల్‌లో స్మార్ట్ కాల్ కేటగరైజేషన్, స్పామ్ ఫిల్టరింగ్, అడ్జస్టబుల్ ప్లేబ్యాక్ స్పీడ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. తెలుగు, హిందీ, బెంగాలీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, గుజరాతీ, నేపాలీ, పంజాబీ, సంస్కృతం, ఉర్దూ వంటి 12 భారతీయ భాషలకు ఈ యాప్ సపోర్ట్ చేస్తుంది. వాయిస్ మెయిల్ సేవలను రోజువారీ జీవితానికి అనుసంధానం చేసే ఉద్దేశంతో వాయిస్‌మెయిల్ సేవలను తీసుకొచ్చినట్లు ట్రూకాలర్ సీఈవో రిషిత్ ఝున్‌ఝున్‌వాలా పేర్కొన్నారు. ఇన్‌స్టంట్ ట్రాన్స్‌స్క్రిప్షన్, స్పామ్ ప్రొటెక్షన్‌తో ఈ ఫీచర్ వస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల ట్రూకాలర్ కాలింగ్ అనుభవం మరింత మెరుగవుతుందని తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



శుక్రవారం । తెలంగాణ
19 డిసెంబర్ 2025
www.ninadam.co.in

# ఘనంగా లయోలా అకాడమీ వేడుకలు

**20 న జరగనున్న గోల్డెన్ జూబ్లీ వేడుకలు**

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్ రెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 18 (నినాదం) :** అల్వాల్ లయోలా అకాడమీ లో 20 వ తారీకు న జరగనున్న గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని లయోలా అకాడమీ యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయోలా అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 20 వ తారీకు శనివారం గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హాజరై ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే అతిథులుగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి అడ్వైజర్ వెంనరేందర్ రెడ్డి ,పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయోలా అకాడమీ సొసైటీ చైర్మన్ రెవరెండ్ ఫాదర్ అమర్ రావు, కరస్పాండెంట్ ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, ప్రిన్సిపల్ ఫాదర్ డాక్టర్ బుచ్చిబాబు, జోసెఫ్ కుమార్ ట్రెజరర్ సుధాకర్ ఫాదర్ అరుణ్ జ్యోతి పీటర్ ఫాదర్ తామస్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి బండ బృందావన్ కాలనీలో సమస్యలకు పరిష్కారం దిశగా అడుగు

**చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రంగారెడ్డి బండ, వుడ్స్ ఎంక్లేవ్ సమీపంలోని బృందావన్ కాలనీ లో రోడ్డు, డ్రైనేజీ సమస్యల పై ప్రజలు సమస్యల ను మేడ్చల్ బిజెపి అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి కార్పొరేటర్ నిధుల నుంచి 20 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా భరత్ సింహారెడ్డి బస్తీ, కాలనీలో స్వయంగా పర్య టించి, రోడ్డు డ్రైనేజీ పనులను వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో జి.నరేందర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,సంపత్, రాజేందర్,రాజశేఖర్ రెడ్డి,లక్ష్మయ్య,శ్రీనివాస్ రావు,ప్రశాంత్,రంజిత్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, ప్రణయ్, శ్రీనివాస్,యూసఫ్,ముంతాజ్, సుక్కమ్మ,సురేందర్ రావు,లక్ష్మణ్ రావు,లక్ష్మి పాల్గొన్నారు.

# చండియా నగర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని వినతి



**కాప్రా, డిసెంబర్ 18 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని చండియా నగర్ కాలనీ వాసులు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని వార్డు కార్యాలయంలో కలిసి కాలనీలో సీసీ రోడ్ల అభివృద్ధి పనుల కొరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కంది రాములు, కటమయ్యా గౌడ్, సత్యనారాయణ, బిరయ్య, సీతాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యారధి డిగ్రీ కళాశాల్లో ఘనంగా పోషణ దినోత్సవం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని భాగ్యారధి డిగ్రీ కళాశాల, సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పోషణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రత్యేక ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి, పోషకాహారం ప్రాముఖ్యతతో పాటు షుగర్, రక్తపోటు, స్థూలకాయం, రక్తహీనత వంటి జీవనశైలి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకుల సతీష్, నేవాలి వెంకట్ రెడ్డి (చైర్మన్, భాగ్యారధి డిగ్రీ కళాశాల), నల్ల జయ శంకర్ గౌడ్ (డైరెక్టర్, భాగ్యారధి డిగ్రీ కళాశాల), ప్రిన్సిపల్ కె. నవీన్ రాజ్ లు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పోషణపై అవగాహన అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆరోగ్య సందేశం అందించడం అభినందనీయ మన్నారు. కళాశాల చైర్మన్ నేవాలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు ఆరోగ్యంపై చైతన్యం కల్పించడమే భాగ్యారధి డిగ్రీ కళాశాల లక్ష్యమని చెప్పారు. న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ద్వారా పోషకాహారం ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేశారని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. డైరెక్టర్ నల్ల జయ శంకర్ గౌడ్ మాట్లాడుతూ, పోషణ అనేది కేవలం ఆహారం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాదిగా ఉంటుందని అన్నారు. చిన్న వయస్సు నుంచే సరైన ఆహార అలవాట్లు అలవరుచుకుంటే అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని చెప్పారు. విద్యార్థులు చేసిన ప్రయత్నం ప్రశంసనీయమని వివరించారు. ప్రిన్సిపల్ కె. నవీన్ రాజ్ మాట్లా డుతూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోషణపై శాస్త్రీయ అవగాహనను ప్రజలకు వివరించగారని అన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపా రు. ఈ పోషణ దినోత్సవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజానికి ఆరోగ్యకరమైన జీవన శైలి పై చైతన్యం కల్పించారని అతిథులు అభిప్రాయపడ్డారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్య త్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం ప్రకటనలో పేర్కొన్నారు.

# లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభించిన అదనపు జిల్లా జడ్జి చంద్రశేఖరరావు

**మిర్యాలగూడ డిసెంబర్ 18(నినాదం) :** ఉచిత న్యాయ సహాయం సద్వినియోగం చేసుకోవాలనీ మిర్యాలగూడ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఎక్స్ అఫిషియో చైర్మన్, ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు కోరారు. గురువారం ఆయన స్థానిక సబ్ కలెక్టరేట్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ లకు న్యాయ సహాయం అందజేస్తారన్నారు. రాష్ట్ర న్యాయ అధికార సేవా సంస్థ ఆదేశాల మేరకు క్లినిక్ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఇందుకు గాను ప్యానెల్ అడ్వకేట్స్ ను నియమించామని వారిని సంప్రదించి ఉచిత న్యాయ సలహాలు, సలహాలు పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రతి శనివారం ప్యానెల్ అడ్వకేట్స్ క్లినిక్ లో ఉంటారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్స్ కొంక వెంకన్న, మేక కుమార్ రెడ్డి, ప్యానెల్ లీగల్ వాలంటీర్ ద్దైద సైదులు, డిఎఓ శ్రీనివాస్ శర్మ, సబ్ కలెక్టరేట్, తహసీల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు




# తూతూ మంత్రంగా అక్రమ కట్టడాలపై అధికారుల చర్యలు

**అక్రమ కట్టడాలకు అధికారులు,**

**కొంతమంది ప్రజా ప్రతినిధుల అండ**

**అక్రమ కట్టడాల పై లక్షల రూపాయల వ్యాపారం**





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి మండలం జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ పరిధిలో ప్రభుత్వ భూములలో వెలుస్తున్న అక్రమ కట్టడాల పై కఠిన చర్యలు తీసుకోవాలని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి మండలం ఎమ్మార్వో వనితా రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములలో అక్రమంగా వెలుస్తున్న అక్రమ కట్టడాలపై తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని వదిలేయడం ద్వారా రాత్రికి రాత్రి కాలనీలు వెలుస్తూ ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. కొంతమంది పేరు ఉన్న ప్రజాప్రతినిధులు మరి కొంత మందిని అడ్డుపెట్టుకొని అమాయకులైన ప్రజలకు గవర్నమెంట్ భూములలో వెలుస్తున్న ఫ్లాట్లను వారికి అంటగడుతున్నారని పూర్తిగా నిర్మాణాల అయిన తర్వాత కూల్చి వేయడం ద్వారా అమాయక ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. స్ప్రింగ్ వ్యాల్యూ, డబుల్ బెడ్ రూమ్, జర్నలిస్ట్ కాలనీ, వద్ద గల ప్రభుత్వములలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరగడమే కాకుండా వాటికి రోడ్లు ఎలక్ట్రిసిటీ మీటర్లు ఎవరి అండదండలతో వస్తున్నాయో ఎంక్వయిరీ చేయాలని కోరారు. సర్వే నెంబర్ 191 లో ప్రభుత్వ భూమిని కాపాడాలని గతంలో పలుమార్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి వినతి పత్రాల సమర్పిస్తే కొంతవరకు మాత్రమే కంచె వేయడం జరిగిందని, అయ్యప్ప స్వామి టెంపుల్ ముందున్న కొండ వెనకాల జరుగుతున్న అక్రమ కట్టడాల పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిలో అడ్డదారిన బిల్డింగులు కడితే ఆ బిల్డింగ్ లో హైడ్రా ఎందుకు కూల్చి వేయడం లేదని, తురకచెరువు, రాజధాని సమీప ప్రాంతంలోని ప్రభుత్వ భూములలో మల్లికార్జున స్వామి టెంపుల్, గోకరాజు గంగరాజు కాలేజీ రోడ్డు, నిజాంపేట వైకుంఠధామం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో కమర్షియల్ షాపులకు అద్దెలకిచ్చి ప్రైవేటు వ్యక్తులు దండుకుంటున్నారని వినతిపత్రంలో సూచించారు. ఇందిరమ్మ కాలనీలలో బాహాటంగానే జెసిబి లతో చదును చేస్తూ కార్ల పార్కింగ్, కమర్షియల్ షాపులు వెలుస్తున్నాయని, ప్రభుత్వ భూములలో షాపులు పెడుతూ డబ్బులను దండుకుంటున్న వారిని ఆపేందుకు ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బాచుపల్లి ఎమ్మార్వో వనితా రెడ్డి ప్రభుత్వ భూములను కాపాడడానికి హైడ్రా రంగనాథుని కలిసి కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారని ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్, శ్రీనివాస్ గుప్తా, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, కార్యదర్శి కౌశిక్ నాయుడు, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణానికి

# నిధులను కేటాయించండి

**బొంతు శ్రీదేవి యాదవ్**



**కాప్రా, డిసెంబర్ 18 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రాంతంలో ఉన్నప్రాథమిక ఆరోగ్య సబ్–సెంటర్ ప్రస్తుతం తీవ్ర శిథిలావస్థలో ఉందని, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల. శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఆరోగ్య కేంద్ర భవనంలో అనేక చోట్ల చీలికలు, నీటి లీకేజీలు ఏర్పడి, మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి నెలకొందన్నారు. భవన పరిస్థితి అక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది, అలాగే ప్రతిరోజూ చికిత్స కోసం వచ్చే రోగుల భద్రతకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రజల భద్రతకే కాకుండా, స్థానిక ప్రజలకు అందాల్సిన అత్యవసర మరియు అవసరమైన వైద్య సేవల అందించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కార్పొరేటర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య సబ్–సెంటర్ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే కలెక్టర్, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కి ఆదేశాలు జారీ చేసారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన మరియు నిరంతర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో దోహదం

**చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో**

**బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం**

**బొంగునూరు కిషోర్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నినాదం) :** ఉచిత వైద్య శిబిరాల వలన పేద ప్రజానికానికి ఎంతో దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ యువ నేత బొంగునూరు కిషోర్ రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ 120 చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మమత ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఉంటున్న కాలనీలలో మెరుగైన ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేసామన్నారు. వైద్యంతో పాటు కాలనీలలో నెలకొన్న సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, వైద్యంతో పాటు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు నెరవేర్చడమే తన లక్ష్యమని తెలియజేశారు. మమత హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సైద్ భాయ్, మొహమ్మద్ కాసిం, మోసిన్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఫాతిమా, రచ్చ నాయక్, శ్రీశైలం యాదవ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# శాంతి ప్రేమ కరుణ రసాలే ఏసుక్రీస్తు బోధనలు


**డీ ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు**



**జవహర్ నగర్, డిసెంబర్ 18 (నినాదం):** శాంతి, ప్రేమ, కరుణ రసాలే ఏసుక్రీస్తు బోధనలని శాంతి కరుణతోటే ఏదైనా సాధించవచ్చునని ప్రపంచానికి శాంతి సూత్రమే ఉన్నత విలువలను బోధిస్తుందని డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. జీసస్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ బార్నాబాస్, పాస్టర్ జాన్ అధ్యక్షతన నాచారం ఫైర్ఫైటింగ్ కాలనీలో మినీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ, ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి మానవాళికి ఎంతో ఉపయోగకరమని శాంతి సామరస్యం ఉన్న చోటే ఉన్నత విలువలు తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని మంచి సమాజం ద్వారానే రాష్ట్రము దేశము ఉన్నత స్థానాల్లోకి వెళ్తాయన్నారు. జవహర్ నగర్ లో ప్రతి పౌరుడు ఏసుక్రీస్తు బోధనలు ఆచరించి, శాంతి స్థాపనకు తోడ్పడాలన్నారు. అనంతరము క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నాగేష్ రజక, అందే నరేందర్, మామిడిపల్లి పరమేష్ చారి, వెంకన్న, పోతగాని వెంకటేష్, మౌలాలి ,కుమార్, కృష్ణ, యేసేపు, రాజు, ప్రేమ్, శ్రీను, డేవిడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**




**వికారాబాద్, డిసెంబర్ 18(నినాదం):** డిసెంబర్ 21న ఆదివారం వరకు జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన చిన్న తప్పులు, అనవసర వివాదాలను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక సదావకాశమని అని పేర్కొన్నారు. రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న అన్ని రకాల కేసుల్లో కక్షిదారులు పరస్పర అంగీకారంతో రాజీ పడవచ్చని ఆమె తెలిపారు. న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఆర్థిక, మానసిక ఒత్తిడులను తగ్గించు కోవ డానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగకరమని, రాజీ ద్వారా ఇరు వర్గాలు గెలిచి నట్లే అవుతుందని అన్నారు. అనవసర గొడవలకు దూరం గా ఉండి, శాంతియు తంగా సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఈ నెల డిసెంబర్ 21వరకు జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలు, కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.

# ఇరువురికి అన్యాయం జరగకుండా సమన్యాయం అందిస్తా

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 18 (నినాదం) :** వివాదంలో ఉన్న స్థలం డాక్యుమెంట్లను నిశితంగా పరిశీలించి ఎవరికీ అన్యాయం జరగ కుండా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మల్కాజిగిరి మండ లంలోని సర్వే నంబర్ 354 లో భూవివాద స్థలాన్ని గురువారం తెలం గాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువర్గాల డాక్యుమెం ట్లను వెరిఫికేషన్ చేసి పంచనామా తయారు చేసి నివేదికను కమీషన్ కార్యాలయాలనికి పంపాలని ఛైర్మన్ రెవెన్యూ అధికారులను ఆదేశిం చారు. ఒక వర్గం వారు చూపించిన డాక్యుమెంట్లను పరిశీలించి ఎవరి కీ అన్యాయం జరగకుండా వాస్తవాలను పరిశీలించి చర్య తీసు కుంటా మని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని వారి భూమిని వారికి ఇప్పిస్తామని ఛైర్మన్ భరోసా ఇచ్చారు.

# తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్

**చైర్మన్‌గా కల్లోజి రవికుమార్ నియామకం**

**కల్లోజు రవికుమార్‌కు శుభాకాంక్షలు**

**తెలిపిన కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పూర్తి స్థాయి అసెంబ్లీ కోఆర్డినేటర్ గా కల్లోజి రవి కుమార్ నియమిం చబడ్డారు. ఈ సందర్భంగా నియామక పత్రంతో వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ గురువారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కల్లోల రవికుమార్ కొలను హనుమంత రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఓన్లీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కి ఉన్న వారిని పూర్తిస్థాయి కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది . అనంతరం రవికుమార్ మాట్లాడుతూ నమ్మకంతో ఇంత బాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరిక శివ , లక్ష్మా రెడ్డి , రషీద్, గణేష్, జలీల్ ఖాన్, కొలన్ జీవన్ రెడ్డి, పాస్టర్లు గోడి శేఖర్, దయానిది పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 18 (నినాదం) :** నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం పెదవుర మండల కేంద్రంలో మార్కెట్ యార్డు లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలును పరిశీలించారు. 17 శాతం తేమతో ,తాలు, తరుగు లేకుండా, నాణ్యత ప్రమాణలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, ధాన్యాన్ని తూర్పారబట్టాలని, మంచు కురుస్తు న్నందున ధాన్య మీద పట్టాలు కప్పి ఉంచాలని, ఎప్పటికప్పుడు తేమ శాతం పరిశీలిస్తూ రైతులకు మేలు కలిగేలా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 107 ధాన్యం లారీలు కొనుగోలు చేశామని , 23,400 కింటాలు సన్న ధాన్యం కొన్నామని చెప్పారు. మంచు ఉన్నందున తేమ వచ్చేవరకు ఆరబోసి తేమ వచ్చిన తర్వాత పూర్తి చేస్తామన్నారు. రైతులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని అడిగారు. ధాన్యం కొనుగోలు విషయంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి ,తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో ఉషాదేవి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# లోక్ అదాలత్‌తోనే సత్వర న్యాయం

**కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారు.. రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు**

**జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18(నినాదం) :** లోక్ అదాలత్ ద్వారానే సత్వర న్యాయం జరుగు తుందని, కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారు.. రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి అన్నారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని ఎస్పీ సునీతా రెడ్డి చెప్పారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 21 న వనపర్తి జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్" జరుగుతుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని, జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల్లో, ఇతర రాజీ పడ్డ దగినకేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ అధికారులు కోరు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని, బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

# రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక

**రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక**



**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం):** స్థానిక పద్మనగర్లోని లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కొత్తపెల్లి రిషిత్ రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ తెలిపారు.గురువారం రోజున కరీంనగర్ పట్టణంలోని రీజన్ స్పోర్ట్స్ స్కూల్ ఇండోర్ లో జరిగిన జిల్లా ఎస్జిఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్జిఎఫ్ అండర్ 14 బాలుర జూడో చాంపియన్షిప్ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొత్తపెల్లి రిషిత్ 50ం కిలోల విభాగంలో బంగారు పథకం సాధించి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనాడు.రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 22 వరకు హన్మకొండ పట్టణంలోని జెఎన్ స్టేడియంలో నిర్వ హించనున్న 69వ రాష్ట్ర స్థాయి జూడో బాలుర చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు . ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియు ఎం. ప్రసాద్ , హనుమంతరావు. ప్రధానో పాధ్యాయులు గోపిక్రిష్ణ ,సమన్వయకర్త రబీంద్రపాత్రో లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థిని, జూడో కోచ్ గోలి సుదాకర్ ను అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

**అవసరమైన వారికి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం)** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూళ్ళు, జిల్లా పరిషత్ పాఠశాలల్లోని సుమారు 12 వేల మంది విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స అందించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శాత వాహన యూనివర్సిటీ సమీపం లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠ శాలలో విద్యార్థులకు నిర్వహి స్తున్న దంత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. బధిర విద్యార్థులకు నిర్వహించిన దంత వైద్య పరీక్షలు, చికిత్స వివరాలను క్యాంపు నిర్వహి స్తున్న డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశా లల్లో చదివే విద్యార్థులు, మున్సిపల్ కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు దంత వైద్య పరీక్షలు నిర్వ హించి అవసరమైన చికిత్స చేయించాలని నిర్ణయించామని అన్నారు.ఇందులో భాగంగా ఇప్పటికే మున్సిపల్ కార్మి కులకు ఒక ప్రత్యేక క్యాంపు నిర్వ హించామని తెలిపారు. జిల్లావ్యా ప్తంగా సుమారు 12 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక క్యాంపుల ద్వారా దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తు న్నామని అన్నారు. ఇప్పటివరకు 9 వేల మంది విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యా యని, 24 మందికి చికిత్స అవసరంగా భావించి ప్రభు త్వ జనరల్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందజేశామని తెలిపారు. స్క్రీనింగ్ పూర్తయ్యాక ఎంత మంది పిల్లలకు చికిత్స అవసరమో గుర్తించి వైద్యం చేయిస్తా మని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసు పత్రిలో దంత వైద్య చికిత్సకు కావలసిన అన్ని సౌకర్యాలు, వైద్య బృందం ఉందని అన్నారు. చికిత్స కు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరా రెడ్డి, ఆర్ఎంఓ నవీన, డెంటల్ ప్రత్యేక నిపుణులు రవి ప్రవీణ్, రణధీర్, సాహిత్య, ప్రిన్సిపల్ కమల పాల్గొన్నారు.

# నాలుగు మండలాల్లో కాంగ్రెస్ విజయకేతనం

**మిగిలిన స్థానాల్లో గట్టిపోటీ ఇచ్చిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు**

**వరుస విజయాలతో కాంగ్రెస్ పై పెరిగిన మరింత బాధ్యత**



**జమ్మికుంట, డిసెంబర్ 18 (నినాదం):** బుధవారం జరిగిన 3వ విడత స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది.నాలుగు మండల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజారిటీతో ప్రజల మనసులను గెలుచుకున్నారు.అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం వరకు తనదైన శైలిలో రాజకీయ ముద్ర వేశారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.అధికారంలో ఉండడం,ఆపై ప్రభుత్వం నుండి అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంలో సఫలీకృతుడు అయ్యాడు. మరో వైపు గట్టి పోటీ ఇచ్చిన కొన్ని స్థానాల్లో తృటిలో చేజార్చుకున్నాయి. ఇప్పుడు ఇచ్చిన తీర్పు ద్వారా కాంగ్రెస్ పై మరింత బాధ్యత పెరిగింది.రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని పదేళ్ల తర్వాత రెండేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు పరుస్తున్న,అమలు చేయబోయే పథకాలను తెలియజేస్తూ ప్రజలకు గ్రామాల సమస్యలపై ప్రణవ్ సారథ్యంలో పరిష్కారం అవుతాయని బలంగా విశ్వసించారు.ఈ విజ యాలతో రెట్టింపు ఉత్సాహంతో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేయడం పక్కా అని భావిస్తున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య వాగ్వాదం

**కాంగ్రెస్ తీరు పై బిజెపి నేతలు యాదగిరి సునీల్ రావు, బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్ మండిపాటు**



**కరీంనగర్, డిసెంబర్ 18 (నినాదం)** కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద గురువారం రోజున ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణులు పార్లమెంట్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బిజెపి , కాంగ్రెస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది . ఇరు పార్టీలు హోరా హోరీగా నినాదాలు చేశా రు. అనంతరం కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయ ముట్ట డికి బిజెపి శ్రేణులు బయ లుదేరడం తో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశా రు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి కాంగ్రెస్ , బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాజీ మేయర్ , యాదగిరి సునీల్ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ లు కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకోపోయిందనే విష యాన్ని కాంగ్రెస్ గుర్తించాలన్నారు. బిజెపి ప్రతీకార రాజకీయాలు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు 2008 ప్రారంభ మైందనీ , ఆ సమయంలో కేంద్రం లో మోడీ ప్రభుత్వం లేదనే విష యాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయ కులు బిజెపిపై చేస్తున్న ఆరోపణ లన్నీ పూర్తిగా రాజకీయ ప్రయోజ నాల కోసం చేస్తున్నవేనన్నారు. కాంగ్రెస్ ఈ కేసును రాజకీయ రంగు పులిమి లబ్ధి పొందాలను కోవడం. మూర?త్వం అన్నారు. డూప్లికేట్ గాంధీ వారసులకు మద్దతిచ్చే నాయకులకు సిగ్గుండాల న్నారు. బిజెపితో ఇలాంటి రాజ కీయ ఆటలాడితే తగిన గుణపాఠం చెబుతామని వారు ఈ సంద ర్భంగా హెచ్చరించారు.

## మాచనపల్లి ఉపసర్పంచ్‌గా
# దొంతరవేన రమేష్ యాదవ్



**జమ్మికుంట, డిసెంబర్ 18 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా దొంతరవేన రమేష్ యాదవ్ మూడోసారి ఎన్నికయ్యారు. గతంలో రెండు సార్లు ఉప సర్పంచి గా పనిచేసిన రమేష్ యాదవ్ బుధవారం జరిగిన స్థానిక ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా గెలిచి ఉపసర్పంచి గా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ఆశీస్సులతో ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడడం సంతోషంగా ఉందని నాకు ఈ అవకాశం కల్పించిన మాచనపల్లి వార్డు సభ్యులకు గ్రామస్తులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కష్టపడి పని చేస్తానని బండి సంజయ్ ఆశీస్సులతో గ్రామానికి నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేయడంలో కృషి చేస్తానని ఆయన తెలిపారు.

**నిస్వార్థ సేవకుడు రమేష్ యాదవ్**

మాచనపల్లి గ్రామ ఉపసర్పంచిగా గెలుపొందిన రమేష్ యాదవ్ గ్రామం అభివృద్ధి కొరకు సేవలు చేస్తారని గతంలో గ్రామ సంక్షేమం కోసం కృషి చేశారని గ్రామస్తులు తెలిపారు. తాను ఏ పార్టీలో ఉన్న తనకు అప్పగించిన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహిస్తారని పదవి లేకపోయినా కేంద్ర మంత్రి సంజయ్ సహకారంతో యాదవ కమ్యూనిటీ కొరకు బోరు ఏర్పాటు చేశారని అలాంటి వ్యక్తి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## సినీ కొరియోగ్రాఫర్‌ను సన్మానించిన సతీష్



**జమ్మికుంట, డిసెంబర్ 18 (నినాదం):** తెలుగు ఫిలిం, టీవీ డాన్సర్స్, డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలి గా ఎన్నికైన సినీ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ (మాస్టర్) సతీమణి సుమలత గురువారం హైదరాబాద్ లో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంటకు చెందిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ జానీ మాస్టర్ దంపతులను శాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈనెల 7న ఎన్నికలు జరగ్గా గురువారం ఉదయం హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్లో అసోసియేషన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జబర్దస్త్ ఆర్టిస్ట్ కిరాక్ ఆర్ పి, తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పోరేషన్ పార్టీ అధ్యక్షుడు అంజన్‌కుమార్ అరెస్ట్**




**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం):** నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ రాజకీయ కక్షతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ వేధింపులను ఖండిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించింది. అంబేద్కర్ చౌరస్తా (కోర్టు) నుండి బయలుదేరిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తోపాటు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ను ఇతర నాయకులను అరెస్టు చేసి బైపాస్ లోని సిటిసి కి తరలించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ పత్రిక కు సంబంధించి ఎటువంటి మనీ లాండరింగ్ జరుగకున్నా ఈడి విచారణ పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ని వేధింపులకు గురిచేయడం దారుణమని ఢిల్లీ కోర్టు స్పష్టమైన తీర్పు ద్వారా బీజేపీ కి చెంపదెబ్బ కొట్టినట్టయిందని అన్నారు. అరెస్టయిన నాయకులను స్వంత పూచీకత్తుపై వదిలి పెట్టారు.

## సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో
# బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతం

**సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కే అశోక్‌కుమార్**




**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 18 (నినాదం):** సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ మరో వైద్య అద్భుతాన్ని సృష్టించింది. కరీంనగర్‌కు చెందిన 15 ఏళ్ల బాలుడు బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుండగా, అతనికి అలోజెనిక్ బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. సీనియర్ కన్సల్టెంట్ హెమటో,ఆంకాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ వైద్యుడు డాక్టర్ కె. అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన చికిత్స అనంతరం బాలుడు పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా కరీంనగర్ యశోద ఆస్పత్రిలో గురువారం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,యశోద హాస్పిటల్స్‌లోని హెమటాలజీ మరియు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ ద్వారా లుకేమియా, లింఫోమాస్, మల్టిపుల్ మైలోమా, అప్లాస్టిక్ అనీమియా, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్ వంటి క్యాన్సర్ క్యాన్సర్ కాని రక్త రుగ్మతలకు వయోజనులు, పిల్లలకు సమగ్ర చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించిన డాక్టర్ అశోక్ కుమార్ ఇప్పటివరకు పిల్లలు, పెద్దలలో 400కు పైగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్‌లను విజయవంతంగా నిర్వహించి నట్లు వెల్లడించారు. ఈ కేంద్రంలో కఠినమైన అంతర్జాతీయ వైద్య ప్రమాణాలు, ఆధునిక రోగ నిర్ధారణ పద్ధతులు, అత్యాధునిక మార్పిడి మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన బహుళ విభాగ వైద్య బృందం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.సకాలంలో రోగ నిర్ధారణతో పాటు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ వంటి అధునాతన చికిత్సల ద్వారా నేడు అనేక రక్త క్యాన్సర్‌లు, జన్యు రక్త రుగ్మతలను పూర్తిగా నయం చేయడం లేదా నియంత్రించడం సాధ్యమవుతుందని డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ నైతిక విలువలతో కూడిన, అధిక నాణ్యతతో పాటు సరసమైన ఖర్చుతో మార్పిడి వైద్యం అందించేందుకు కట్టుబడి ఉందని, దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి హెమటాలజీ సేవలను అందిస్తున్నట్లు, ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.

## వార్డు మెంబర్లుగా
# వదిన, మరిది గెలుపు






**హుస్నాబాద్ డిసెంబర్ 18 నినాదం.:** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో జరిగిన మూడవ విడత గ్రామపంచాయతీ జరిగిన ఎన్నికల్లో ఒకే ఇంటి నుంచి నిలబడిన ఇసంపల్లి అరుణ ఏడో వార్డు మెంబర్ గా, రెండవ వార్డ్ మెంబర్గా ఇసంపల్లి రాజు ఎన్నికయ్యారు. అదేవిధంగా ఇసంపల్లి రాజు గోవర్ధనగిరి గ్రామ ఉపసర్పంచ్ గా కూడా నియామకమయ్యారు. ఒకే ఇంటికి చెందిన వదిన మరిదిలు గెలవడంతోపాటు ఉప సర్పంచ్ గా కూడా ఎంపిక అవ్వడంతో వారింట్లో సంబరాలు నెలకొన్నాయి. వీరి గెలుపు పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఈడి, సిబిఐలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం):** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కుట్రపూరితంగా వేధింపులకు గురి చేయడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల బిజెపి కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టాలని ఏఐసీసీ పిలుపు మేరకు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నారని, కరీంనగర్ పోలీసులు వారిని అడ్డుకుని గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టులు, కాంగ్రెస్ అగ్ర నేతల ప్రమేయం లేదని తీర్పు ఇచ్చిందనీ అయినపటికీ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈడి, సిబిఐ లను జేబు సంస్థలుగా వాడుకుంటూ, రాజకీయంగా వారిని అణగదొక్కాలని ప్రతీకార చర్యలకు పాల్పడుతూ, మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే కాంగ్రెస్ శ్రేణులు బిజెపి నాయకులను ప్రజా క్షేత్రంలో తిరగనివ్వబోమని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

## నాయకుడిగా కాదు
# సేవకుడిగా సేవలు అందిస్తా

**నా గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్**



**జమ్మికుంట, డిసెంబర్ 18 (నినాదం) :** ప్రజలు తనపై విశ్వాసంతో సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించిన విలాసాగర్ గ్రామ ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని నూతనంగా ఎన్నికైన గరిగంటి శ్రీధర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీసీ బిడ్డగా బరిలోకి దిగిన తనపై నమ్మకంతో విలాసాగర్ గ్రామస్తులు అక్కున చేర్చుకుని ఆశీర్వదించడం సంతోషంగా ఉందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కష్టసుఖాలలో అండగా ఉంటానని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని శ్రీధర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో సర్పంచిగా గెలిచానని తన పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈటల రాజేందర్ సహకారంతో గ్రామానికి నిధులు తీసుకు వచ్చి జిల్లాలోని విలాసాగర్ గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించిన విలాసాగర్ గ్రామ యువతకు పెద్దలకు ఆడబిడ్డలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. మీ సహకారం ఇలాగే అందిస్తే భవిష్యత్తులో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నిర్భయంగా తనకు ఫోన్ చేయవచ్చునని తప్పకుండా స్పందించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మండల జిల్లా స్థాయి అధికారుల సహకారంతో గ్రామానికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని తెలిపారు.

## సమరయోధుల ఐక్యత భావం
# వల్లే స్వేచ్ఛ సాధ్యమైంది

**త్యాగాలు, బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించింది**

**జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్**




**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం)** ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మరణార్థంగా నగరంలోని న్యూ కేంబ్రిడ్జ్ పబ్లిక్ స్కూల్, ఖాన్‌పురాలో చరిత్ర గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం రోజున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, కరీంనగర్ జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో మత, కుల, ప్రాంత, భాష భేదాలు లేకుండా ప్రజలంతా ఏకతాటిపై నిలబడి పోరాడారు. అనేక త్యాగాలు, బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించింది. బ్రిటీష్ ప్రభుత్వం విభజించు,పాలించు అనే కుట్రతో దేశాన్ని విభజించడానికి ప్రయత్నించినప్పటికీ, సమర యోధుల ఐక్యత భావం వల్లే స్వేచ్ఛ సాధ్యమైంది. ఆ ఐక్యత భావాన్ని మరింత బలపరచి దేశాన్ని ప్రపంచంలో అగ్రగామి రాజ్యంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని పిలుపు నిచ్చారు. కార్యక్రమం చివరిలో ప్రఖ్యాత చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహమ్మద్ రచించిన అల్లురిక సీతారామరాజు కు అండగా నిలిచిన ఫజ్లుల్లాహ్ ఖాన్, షేక్ మదీనా అనే చరిత్ర గ్రంథాన్ని ముఖ్య అతిథి ముహమ్మద్ తాజుద్దీన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యం ఏ. జమీల్, ఖాజా మొజ్జారుద్దీన్, స్కూల్ ప్రిన్సిపల్ ఇర్ఫాన్ ఖాసీం, అడ్వకేట్ షేక్ బారి, వసీం అవేజ్, ఇమ్రాన్ ఘనీ, అజీముద్దీన్తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్
# అవార్డుకు ఎంపికైన సిఎం

**-వంచ శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 18(నినాదం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుదు ప్రతిష్టాత్మక రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైన శుభ సందర్భంగా, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం కరీంనగర్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సిఎం మరిన్ని అవార్డు లు పొందాలని ఆకాంక్షించారు.

# వావిలాల గ్రామస్తుల వినూత్న తీర్పు

**నిజాయితీకి పట్టం కట్టిన గ్రామస్తులు**

**యువనేత వైపు మొగ్గు చూపిన యువత**

**కొండ అర్జున్ గెలుపుతో సంబరాలు**



**జమ్మికుంట, డిసెంబర్ 18 (నినాదం) :** జమ్మికుంట మండలం వావిలాల గ్రామ ప్రజలు విలక్షణమైన తీర్పును అందించారు. వావిలాల గ్రామ సర్పంచ్ గా యువ నాయకుడు కొండ అర్జున్ ను దీవించి గెలిపించారు. టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కొండ అర్జున్ కు వావిలాల సర్పంచ్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వకున్నా ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలుపొందారు. అర్జున్ పై వావిలాల గ్రామస్తులు నమ్మకం పెట్టుకొని ఆయనను గెలిపించడం తో ఎంతో అనుభవం ఉన్న రాజకీయ నాయకులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు. యువతకు అవకాశం కల్పిస్తే నిస్వార్థంగా సేవ చేస్తారని నిజాయి తీగా పని చేస్తారని నమ్మి పార్టీలకు అతీతంగా కొండ అర్జున్ ను వావిలాల గ్రామస్తులు గెలిపించి ఆయనకు మద్దతుగా నిలిచారు.

**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను..**

నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా.. కొండ అర్జున్ తనపై నమ్మకంతో సర్పంచుగా గెలిపించిన వావిలాల గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని గ్రామ సంక్షేమం కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తానని ఎంత కష్టమైనా పడతానని గ్రామ సమస్యల పరిష్కారంగా పనిచేస్తానని అర్జున్ తెలిపారు. తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించిన గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది పెద్దల ఆశీర్వాదం యువత సపోర్టుతో గెలిచానని నా గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి తన సేవలను అందిస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి సాయి శక్తుల కృషి చేస్తానని అర్జున్ తెలిపారు.

## రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో

# మహబూబాబాద్‌లోనే..

### ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్: ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ వెల్లడి

**మహబూబాబాద్ డిసెంబర్ 18 (నినాదం):** శుక్రవారం రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటుకై అఖిలపక్ష ప్రజాసంఘాలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తో సమావేశం అవడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత జూన్ నెల నుండి ఈ యొక్క రైల్వే మెగా మెయింటెనెన్స్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం వివిధ రకాల ప్రయత్నాలను చేయటం జరిగిందని ఒక వైపున రాష్ట్ర ప్రభుత్వం మరోవైపున రైల్వే సంబంధిత ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి మాట్లాడి వారి సూచనలు సలహాలు తీసుకున్నాము. ఈ క్రమంలో ముఖ్యంగా ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహకారంతో ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రక్రియను ముందుకు కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రత్యేక పరిస్థితుల్లో రహస్యంగా భూ సర్వేలు నిర్వహించి సంబంధిత అనంతరం శివారులోని సుమారు409 ఎకరాలలో ఏర్పాటుకు కోసం సర్వే చేపించడం జరిగిందని ఇట్టి సర్వే వివరాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వేజనరల్ మేనేజర్ కు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ ద్వారా పంపించడం జరిగిందని తెలియజేశారు. ఇది ఎక్కడికి



తరలిపోదని అలా జరిగే ప్రయత్నాలు అన్నీ కూడా అడ్డుకుంటామని అందుకోసం అవసరమైన సందర్భాల్లో రాజకీయ పార్టీలు కూడా మహబూబాబాద్ ప్రాంత అభివృద్ధికి ఈ డిపో ఏర్పాటుకు సహకరించాలని కోరారు. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కి సహకారం అందించిన ఎంపీ పోరిక బలరాం నాయక్ కి సహకరించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కి అభినందనలు తెలిపిన అఖిలపక్షం. శంకుస్థాపన మరియు ప్రారంభం అయ్యేవరకు కలిసికట్టుగా కృషి చేద్దాం అని తెలిపారు. సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి సిపిఎం జిల్లా కార్యదర్శిసాధుల శ్రీనివాస్ కోఆర్డినేటర్ మైస శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలన్న, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు గణపురపు అంజయ్య ప్రజాసంఘాల నాయకులు గుగ్గిళ్ల పీరయ్య పిల్లి సుధాకర్ కొండ్ర ఎల్లయ్య బీమా నాయక్ రమేష్ నాయక్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కొత్తపెల్లి రవి బీఎస్పీ రాష్ట్ర నాయకుడు దార్ల శివరాజ్ టిడిపి నాయకుడు ప్రేమ్చంద్ వ్యాస్, ఎం సి పి ఐ నేత కంచె వెంకన్న మైనార్టీ నేత ఇక్బాల్ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి కాంగ్రెస్ నేతలు ఎండి మొహమ్మద్ ఖలీల్, మొహమ్మద్ జాకీర్ హుస్సేన్ మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను గుర్తించే ప్రక్రియ

# వేగవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం)** జిల్లాలోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అధికారు లతో ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. భూభారతి డేటా ప్రకారం ఆయా మండలాలు, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను సర్వే నెంబర్ల ఆధారంగా గుర్తించి డేటా అప్లోడ్ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఆలస్యం అయ్యిందని, వారం రోజుల్లో భూముల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఇంకా దాదాపు 5 వేల ఎకరాలు గుర్తించాల్సి ఉందని, అదేవిధంగా 7 వేల ఎకరాలు అసైన్డ్ భూములను గుర్తించాల్సి ఉందని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, హెచ్.హెచ్.ఒ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల అవసరాలకు

# అనుగుణంగా అభివృద్ధి

### నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం):** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగర పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టామని తుమ్మల నా గేశ్వర రావు తెలిపారు. మంత్రి గురువారం ఖమ్మం నగరం 14వ డివిజన్ గోపాలపురం నందు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచ నా వ్యయంతో చేపట్టిన బీటి, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ క మీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రజలకు అవసరమైన మౌళిక వస తుల కల్పన కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి సంపూర్ణంగా సహకరిస్తు న్నారని తెలిపారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన మాట ప్రకారం భూ కబ్జాదారులు, రౌడీలను నగరానికి దూరంగా పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుత పాలనలో అక్రమ కేసులు, భూ కబ్జాలు, మట్కా, గంజాయి ఎట్టి పరిస్థితుల్లో ఉండవని మంత్రి స్పష్టం చేశారు. గంజాయి వల్ల మన బిడ్డలు నాశనం అవుతా రని, దౌర్భాగ్యులు సంపాదన కోసం చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసే దుస్థితి వచ్చిందని, దీనిని నియంత్రించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించా లని మంత్రి కోరారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం 50 కోట్ల ని ధులు మంజూరు చేసిందని, జన వరి నెలలో మరో 50 కోట్లు ప్రభు త్వం మంజూరు చేసేలా కృషి చే స్తున్నామని మంత్రి తెలిపారు. ప్ర జలకు ఉపయోగకరమైన పను లు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధి కారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్త య్యేలా చూడాలని మంత్రి ఆదే శించారు. గోపాలపురంలో శంకు స్థాపన చేసిన అభివృద్ధి పనులు మూడు నెలల లోగా పూర్తి చేయా లని, అభివృద్ధి పనులు పూర్తి కాని పక్షంలో మరిన్ని నిధులు మంజూ రు కావని, చేసే పనిలో కూడా నా ణ్యత ప్రమాణాలు పాటించాలని, పది కాలాల పాటు చేసిన పని ప్ర జలకు ఉపయోగపడే విధంగా ఉం డాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా త్రాగునీటి సర ఫరా, నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తు న్న నిధులను పూర్తిస్థాయిలో సద్వి నియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంట పడి నాణ్యతతో ఎవరు పూర్తి చేయి స్తారో, ప్రజలలో వారికి ప్రాబల్యం పెరుగుతుందని, రాబోయే ఎన్నిక ల్లో అటువంటి వారు విజయం సా ధిస్తారని మంత్రి తెలిపారు. ప్రజల ఇబ్బందులను అధికారులతో సమ న్వయం చేసుకుంటూ పరిష్కరించే దిశగా నాయకత్వం పని చేయాల ని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాలని, రాజకీయంగా ఎటువం టి వివక్ష చూపాల్సిన అవసరం లే దని మంత్రి అధికారులకు సూచిం చారు. ఖమ్మం మున్సిపల్ కమీష నర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 14వ డివిజన్ నందు 2 కోట్ల 25 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారని, కిలో మీటర్ మేర సిసి డ్రెయిన్, 2 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు చేప ట్టడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి భవనం, ఓపెన్ జిమ్ ఇటువంటి అభివృద్ధి కార్యక్రమా లను గోపాలపురం డివిజన్ నందు పూర్తి చేశామని, ఖమ్మం నగరానికి ఇటీవలె మంజూరైన 50 కోట్ల గ్రాం ట్ లో 14వ డివిజన్ కు కోటి రూ పాయలు కేటాయించామని, దీనికి సంబంధించి పనులు త్వరలో మం జూరు చేస్తామని అన్నారు. నగరం లోని అన్ని డివిజన్లలో ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నా యని, మన నగరానికి మణిహా రంగా కేబుల్ బ్రిడ్జి, ఖమ్మం ఖిల్లాకు రొప్ వే, సింథటిక్ ట్రాక్ ప్రధాన రో డ్ల విస్తరణ వంటి అభివృద్ధి పను లు జరుగుతున్నాయని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా, పచ్చదనం పెరిగేలా పటిష్ట చర్యలు చేపట్టా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మ న్ హనుమంత రావు, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఇర్రి గేషన్ ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, వివి ధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ సిస్టర్‌గా

# మృణాల్ ఠాకూర్?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న–చె÷–లలెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే. ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది. కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.



## రవితేజ మూవీకి చిరు

# వాయిస్ ఓవర్

మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం.



NINADAM CINEMA



## రెండు ఓటిటిల్లోకి

# సంతాన ప్రాప్తిరస్తు

ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పుడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది.

## హద్దుమీరిన

# అభిమానం

### నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి.



## దురంధర్‌తో సత్తా చాటిన అక్షయ్ ఖన్నా

'ధురంధర్' వంటి సూపర్ హిట్ సినిమాతో సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా క్రేజ్ మరోసారి ఆకాశాన్ని తాకింది. రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ సినిమాలో అక్షయ్ ఖన్నా రెహ్మాన్ డకైట్ అనే పవర్‌ఫుల్ నెగటివ్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విలన్ అయినప్పటికీ హీరోకంటే ఎక్కువ ప్రశంసలు దక్కడం ఆయన నటనకు నిదర్శనంగా మారింది. ప్రతి సీన్‌లో తనదైన స్టైల్, ఇంపాక్ట్‌తో మెరిసిన అక్షయ్ ఖన్నా 'ధురంధర్' సినిమాకు ప్రధాన బలంగా నిలిచారు. ఇదే ఏడాది ప్రారంభంలో విక్కీ కౌశల్ హీరోగా నటించిన 'చావా' సినిమాలో ఔరంగజేబు పాత్రలో అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆయన, ఇప్పుడు 'ధురంధర్'తో మరోసారి తన సత్తా చాటారు. కథ, పాత్ర ఏదైనా సరే.. తెరపై కనిపిస్తే తనదైన ముద్ర వేయడం అక్షయ్ ఖన్నాకే చెల్లింది అని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇక సినిమాలతో పాటు అక్షయ్ ఖన్నా వ్యక్తిగత జీవితం కూడా తరచూ చర్చకు వస్తుంటుంది. ప్రస్తుతం ఆయన వయసు సుమారు 50 సంవత్సరాలు. అయినప్పటికీ ఇప్పటివరకు పెళ్లి చేసుకోలేదు. దీనిపై గతంలో ఓ మీడియా ఇంటర్వ్యూలో అక్షయ్ ఖన్నా చాలా స్పష్టంగా మాట్లాడారు. 'నాకు బాధ్యతలు వద్దు. నేను ఒంటరిగా ఉండటానికే ఇష్టపడతాను. ఎవరి గురించి ఆందోళన చెందకుండా నా జీవితాన్ని నేను ఆస్వాదించాలనుకుంటాను. నాకు ఇప్పుడు ఉన్న జీవితం చాలా బాగుంది. దాన్ని ఎందుకు మార్చుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787